ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

కాజువల్ (249 చె. మీ వరకు)	చెం.మీ.	రు. 6/-
కంట్రాక్టు (250 చె. మీ 12 నెలలు)	"	రు. 4/-
ప్రాస్పెక్టస్ కంపెనీ మీటింగ్స్, వర్క్లీ నోటీసు, టెండర్ నోటీసులకు	"	రు. 8/-
వైర్యన్ స్పీచ్	"	రు. 7/-
కాజువల్ పాపర్		రు. 40/-
కంట్రాక్టు (26పాపర్స్×12నెలలు) పాపర్		రు. 30/-

ఐ. ఇ. ఎస్. ఎస్—సర్చార్జి 20%

వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్.

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్-3. ఆం.ప్ర.

సంపుటి : 17 సంచిక 110 * సికింద్రాబాద్ 20-1-1977 గురువారం * 6 పేజీలు 25 పైసలు

రాష్ట్రంలోలోక్‌సభస్థానాలన్నీ కాంగ్రెస్ గెలవడం తథ్యం

ఈ నెల 25వ తేదీన పార్టీ అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జనవరి 19 (సమాచార్)

రానున్న లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రం లోని 42 స్థానాలన్నిటినీ కాంగ్రెస్ పార్టీ గెలుచుకో గలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటిరాత్రి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ఢిల్లీమండి తిరిగివచ్చిన తర్వాత వత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ఆయన పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ ఈ నెల 25 వ తేదీన సమావేశం కాగలదని చెప్పారు.

లోక్‌సభ ఎన్నికలద్వారా ఫిబ్రవరి 2వ తేదీనుండి ప్రారంభంకావలసిన రాష్ట్ర విధానసభ సమావేశాలను మారుస్తారాఅని ప్రశ్నించగా, ఈ విషయంలో ఏ నిర్ణయమూ తీసుకునేముందు న్యాయశాఖను సంప్రదించ వలసిఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ఇక్కడికి చేరుకోగానే రాష్ట్రపోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ అయనను కలుసుకొని కొద్దిసేపు మాట్లాడారు. తర్వాత ముఖ్యమంత్రి తమ మంత్రివర్గ సహచరులతోను, ఇతర కాంగ్రెస్ నాయకులతోను సమావేశం జరిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలోని 41 స్థానాలలో కాంగ్రెస్ బలం 39 కాగా, సి. పి ఐ కి సి. పి. ఎం. కు చెరొక స్థానం ఉన్నాయి.

లోకసభ నియోజకవర్గాలను పునర్విభజించిన తర్వాత ఈసారి స్థానాల సంఖ్య 42 కు పెరిగింది.

పంజాబ్ నుండి పోటీ చేయాలని సంజయ్‌కు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

పంజాబ్ నుండి లోక్‌సభ స్థానానికి పోటీ చేయాలని శ్రీ సంజయ్‌గాంధీని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జైల్‌సింగ్ కోరారు.

శ్రీ సింగ్ నేడిక్కడ శ్రీ సంజయ్ గాంధీని కలుసుకొని ఈ విజ్ఞప్తి చేశారు.

మార్చి 16,17,18 తేదీలలో ఎన్నికలు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, జనవరి 19

లోకసభ ఎన్నికలు మార్చి 16 17.18 తేదీలలో జరుగుతాయి. ఫలితాలను 20వ తేదీన ప్రకటిస్తారు.

కొత్తలోకసభ ఆదే నెల 21 లేక 22వ తేదీన సమావేశ మవుతుంది. నెలాఖరులోగా బోట్ ఆన్ అక్కౌంటును ఆమోదిస్తుంది.

నిషిద్ధ సంస్థలకు చెందినవారిని తప్ప తక్కిన రాజకీయ ఖైదీలందరి విడుదలకు ప్రభుత్వం ఉత్తర్వులు చేసింది.

మొత్తం 542 లోక్‌సభ స్థానాలలోను ఆంగ్లో-ఇండియన్లకు రిజర్వు చేసిన రెండు స్థానాలు మినహా తక్కిన స్థానాలన్నింటికీ కాంగ్రెస్ పోటీ చేయగలదని పార్టీ వర్గాల వారు తెలియజేసారు. ఆర్థిక. రాజకీయ పరిస్థితులు మెరుగయిన దృష్ట్యా తమకు కనీసం 400 స్థానాలు లభించగలవన్న విశ్వాసం వారు వెలిబుచ్చారు.

కాంగ్రెస్ ఈసారి ఏ పార్టీతో కూడా ఎన్నిక ఒప్పందాలు చేసుకోకపోవచ్చు.

కాంగ్రెస్ తమతో ఒప్పందం చేసుకోని పక్షంలో తాము అకాలీలతో సద్భావాలు చేసుకొనగలమని భారతకమ్యూనిస్టు పార్టీ (సి. పి. ఐ.) సభ్యుడొకరు అన్నారు.

దేశంలో రాజకీయపరిస్థితిపై పరిశీలనకు ప్రతిపక్షాలు ఈనెల 22 వ తేదీన ఇక్కడ సమావేశం కానున్నాయి.

ప్రతిపక్షాలు ఐక్యంగా ఎన్నికలలో పోటీ చేయగలవని లోకసభలో సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. ఎస్. మిశ్రా సూచించారు.

ఎన్నికలపై ప్రధానిప్రకటన పట్ల మరికొందరి హర్షం

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

లోక్‌సభను రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరిపించడానికి ప్రధాని గైకొన్న నిర్ణయం వల్ల మరికొందరు రాజకీయనాయకులు నేడు హర్షం ప్రకటించారు.

అత్యంత ప్రధాన ఘట్టాలలో ఇదివరకు ఎంతో సమయోచితమైన నిర్ణయాలు గైకొన్నట్లే ఈసారికూడా ప్రధాని సమయోచితమేగాక ఎంతో సాహసోపేతమైనటువంటి నిర్ణయాన్నిగైకొన్నారని, దూరదృష్టి మరిశీలమైన పరిశీలనా శక్తివల్ల ఆమె సమయస్ఫూర్తిగల చైతన్యవంతమైన నాయకత్వం పమకూర్చ గలుగుతున్నారని హిమాచలప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. పార్మార్ అన్నారు. ప్రజాస్వామ్యపరిరక్షణలో నెహ్రూ కుటుంబానికి గల అకుంఠితవిశ్వాసాన్ని ప్రధాని నిర్ణయం ద్రువపరచినదని ఆయన అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను అఖండమైన మెజారిటీతో ఎన్నుకొని హిమాచలప్రదేశ్ ప్రజలు ప్రధానిపట్ల తమ సంపూర్ణ విశ్వాసం ప్రకటించగలరని ఆయన అన్నారు.

ప్రకాశ్ వీర్ శాస్త్రి

లోకసభకు ఎన్నికలు జరుపనున్నట్లు ప్రధాని చేసిన ప్రకటనపట్ల పార్లమెంటు సభ్యుడు శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి హర్షం ప్రకటించారు.

అస్థిరపరిస్థితి ఇంతటితో అంతమొందగలదనీ. అభివృద్ధికృషి ఇతోధికంగా సాగడానికి మార్గం సుగమం కాగలదని ఆయన తన ఆశాభావం వ్యక్తపరచారు. ఎన్నికలు. ప్రజాస్వామ్యాన్ని సుస్థిరమొనర్చేవిధంగా, ఆదర్శప్రాయమైన స్థాయిలో జరుగగలవని కూడా శ్రీ ప్రకాశ్ వీర్‌శాస్త్రి తనవిశ్వాసాన్ని ప్రకటించారు.

టి. అంజయ్య

ప్రధాని సరైన సమయంలో నిర్ణయం గైకొన్నారని కార్మిక మంత్రి శ్రీ టి.

(మిగతా 4వ పేజీలో)



భార్య కళ్ల ముందరే భర్త దారుణ హత్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

భార్యనొదునొక్కి, ఆమె కళ్ళముందరే భర్తను దారుణంగా హత్యచేసి ఇంటిలోని విలువైన వస్తువులు, డబ్బు దోచుకొని పోయిన సంఘటన నేటి తెల్లవారుజామున మాదన్నపేట పోలీసుస్టేషన్ పరిధిలోని ఈదిబజార్‌లో జరిగింది.

మరణించిన వ్యక్తిపేరు మహమద్‌బిన్ అబ్దుల్లా అల్‌హబ్బి అతని వయస్సు 35 సంవత్సరాలు. నేటివేకువజామున 3-30 గంటల సమయాన ఐదుగురుదుండగులు గోడదూకిఇంటిలో ప్రవేశించి ఈ దారుణానికి ఒడిగట్టారని పోలీసులు చెప్పారు. అరవకుండా అతనిభార్య నోరునొక్కేసివారుఆమె కళ్లఎదుటే అబ్దుల్లాను భయంకరంగా హత్యచేసారు. హతుని ఒంటిమీద 19 కత్తిపోట్లు కనిపించాయి. హత్యానంతరం వారు ఆ ఇల్లూరిని కత్తితో భయపెట్టి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కున్నారు. ఒక ట్రాన్సిస్టరు కంటేపరికార్డర్ చేతివాచీ, ఒక సైకిలు, 2700 రూపాయల నగదుకూడా వారు దొంగలించుకొని పారిపోయారు.

హత్యను గురించిన సమాచారం అందగానే డిప్యూటీ పోలీస్ కమిషనర్‌లు శ్రీ ఇస్మాల్ ఫుల్లన్న. శ్రీ సి. రామస్వామి హత్యాస్థలానికి వెళ్లిచూసారు. పోలీసు శునకాలను కూడా రప్పించి దర్యాప్తుచేస్తున్నారు. శ్రీ ఇస్మాల్‌ఫుల్లన్న. అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీ కె. వి. ఎల్. ఎన్. వీరభద్రరావుల ఆధ్వర్యంలో నగర నేర పరిశోధనశాఖ వారు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు. అబ్దుల్లా 18 నెలల పాటు నర్సియన్ ఇలవంటి దేశాలలో గడిపి మూడు నెలల క్రిందటే నగరానికి వచ్చారు.



ఫిబ్రవరి 18నాటికి కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా సిద్ధం

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులజాబితాను పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ ఈ ఫిబ్రవరి 2 వ తేదీ నుండి సమావేశాలు జరిపి ఖరారు చేయాలని నిన్నరాత్రి కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలోనిర్ణయించినట్లు నేడుప్రకటించారు.

ఈ నెల 28 వ తేదీలోగా అభ్యర్థుల జాబితాను పంపాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీని కోరినట్టు తెలిసింది.

ఫిబ్రవరి 18 వ తేదీ నాటికి మొత్తం జాబితా సిద్ధమవుతుందని ఆశిస్తున్నారు.

ఎన్నికల కమిటీలు లేని రాష్ట్రాలలో రాష్ట్ర కాంగ్రెసు కమిటీ కార్యవర్గాలే ఎన్నికల కమిటీలుగా వ్యవహరిస్తాయని నిర్ణయించారు.

చేనేత కార్మికుని దినసరి ఆదాయాన్ని 20రూపాయలకు పెంచేఅపూర్వపథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 19

చేనేత కార్మికునికి రోజుకు 15 నుండి 20రూపాయల ఆదాయం లభించే రోజులు అట్టేదూరంలోలేవు. చేనేత కార్మికుల ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరచడానికి విప్లవాత్మకమైన పథకాన్ని ప్రభుత్వం రూపొందించింది.

ప్రస్తుతం నేతమగ్గంపై ముగ్గురు భర్త భార్య, పిల్లవాడు పనిచేస్తేకాని రోజుకు ఐదుబదరవు మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేయలేరు. దీనిపై ముగ్గురికి కలసిలభించే దినసరి ఆదాయం మూడురూపాయల ఏభై పైసలు మాత్రమే.

మిల్లువస్త్రాల పోటీని తట్టుకొని చేనేత పరిశ్రమ నిలద్రొక్కుకోవడానికి ప్రభుత్వం ఇచ్చే రిబేటులేక సబ్సిడీ ఈ పరిశ్రమ శాశ్వతంగా ప్రభుత్వంపై ఆధారపడేలా చేస్తున్నది కాని దీనికి తాత్కాలికమైన పరిష్కారాన్ని మాత్రమే ఇస్తున్నది. మరమగ్గాలపై ఉత్పత్తిచేసేవస్త్రానికి చేనేతవస్త్రానికి మాత్రంపేరేలేక గుర్తుపట్ట వీలులేనందున మరమగ్గాలపై ఉత్పత్తిచేసేవస్త్రాన్ని చేనేత వస్త్రంగా చెలామణీచేసి విక్రయించకుండటంలో ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం చేనేత కార్మికులకు అందకుండాపోతున్నది. ఇతరులు లాభపడుతున్నారు. అందువలన ప్రభుత్వం ఈ పరిశ్రమకు ఆర్థికసహాయం ఇచ్చే విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. రిబేటు లేక సబ్సిడీ ఉత్పత్తి దశలో ఇవ్వాలా లేక మార్కెటింగ్‌దశలో ఇవ్వాలా అనే సందిగ్ధావస్థ ఏర్పడింది.

అందువల్ల ఈ సమస్యకు పరిష్కారం లాభసాటిగాలేని చేనేత మగ్గాల స్థానే మరమగ్గాలను ప్రవేశపెట్టడమని రాష్ట్ర చేనేత వాణిజ్య శాఖమంత్రి శ్రీ కె.వి. కేశవులు నేడు వివరించారు. మరమగ్గాలను ప్రవేశపెట్టడానికి సంబంధించిన పథకం గురించి ఏర్పడిన సందేహాలను నివృత్తి చేశారు.

మరమగ్గాన్ని నడుపడానికి ఒక వ్యక్తి చాలునని దానికి భారీ పెట్టుబడి అవసరంలేదని చేనేత కార్మికుని భార్య అవసరమనుకుంటేపేదైనా ఉత్పత్తిని కోళ్ల పెంపకం పాడిపరిశ్రమ లాంటివి అనుసరించవచ్చని ఎక్కువ ఆదాయం వస్తున్న చేనేత కుటుంబం పిల్లలు బాగా చదువుకోవచ్చని ముదునలభయిన తల్లిదండ్రులు విశ్రాంతి తీసుకోవచ్చని మంత్రి శ్రీ కేశవులు తెలిపారు. చేనేత మగ్గాలు అన్నింటిని తీసివేయాల్సిన అవసరంలేదని గద్వాల. పోచంపల్లి చీరెలు హస్తకళలు ఉట్టిపడే వస్త్రాలు, ఎగుమతికి అర్హమైన వస్త్రాలను తయారుచేసే మగ్గాలను యథాతథంగా ఉంచవచ్చని అట్టి చేనేత పరిశ్రమను ఇంకా అభివృద్ధి పరచవచ్చని శిక్షణసౌకర్యాలను కల్పించవచ్చని ఆయన అన్నారు. చేనేత కార్మికులకు ఇచ్చే మరమగ్గాలను ఫ్యాక్టరీ పద్ధతిలోకాక

(మిగతా 2వ పేజీలో)

ఎన్నికల వ్యూహంపై కమ్యూనిస్టేతర ప్రతిపక్ష నాయకుల మంతనాలు

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల నాయకులు నేడు ఇక్కడ సమావేశమై, మార్చిలోఎన్నికలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల ఏర్పడిన పరిస్థితిని గురించి చర్చించారు. కమ్యూనిస్టేతర ప్రతిపక్షాల విలీనం గురించికూడాతమ సమావేశంలోచర్చించారు. చర్చలురేపుకూడా కొనసాగుతాయి. రేపు మరికొందరు నాయకులు ఈ సమావేశాలకు హాజరవుతారు.

సంస్థాకాంగ్రెస్ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయి నేటి సమావేశానంతరం వత్రికా విలేకరులతో మాట్లాడుతూ చర్చల పర్యవసానం గురించి ఆశాభావం ప్రకటించారు.

నేటి సమావేశంలో పాల్గొన్న వారిలో శ్రీ అటల్ బిహారీ వాజపేయీ, శ్రీ ఓమ్ ప్రకాశ్ త్యాగి (జనసంఘం), శ్రీ అశోక్ మెహతా, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా (సంస్థా కాంగ్రెస్), శ్రీ పీలూమోడి, బిజూపట్నాయక్ (బి. ఎల్. డి). శ్రీ మధు దండావతే శ్రీ సమర్‌గుహా (సోషలిస్టు పార్టీ) ఉన్నారు

ఎన్నికల నిర్వహణకై ప్రధాని తాను ఉచితమని భావించిన తేదీ నిర్ణయించే హక్కు ఆమెకు ఉన్నదని శ్రీ మొరార్జీ అన్నారు. "కాని జాతి మేలును దృష్టిలో పెట్టుకొని అన్ని వర్గాలవారికి న్యాయం చేకూరడానికి అవకాశమిచ్చేట్టుగా ఆమె తన నిర్ణయాధికారాన్ని వినియోగించాలని అని ఆయన అన్నారు.

జె. పి. పలహా

పాట్నా, జనవరి 19 (సమాచార్)

లోక్‌సభకు మార్చిలో జరుగబోయే ఎన్నికలలో ప్రతిపక్షాలు ఐక్యంగా పోటీచేయాలని శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ సూచించారు.

ప్రతిపక్షాలు సమయోచితంగా వ్యవహరించి ఒక్కటైనిలిచి ఎన్నికలలో ఒకేపార్టీ వలె పోటీచేయగలవని ఆశిస్తున్నట్లు నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రధాని శ్రీమతి గాంధి నిన్న చేసిన ప్రకటన పట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు.

ప్రతిపక్షాలు విలీనమై ఒకే పార్టీగా ఏర్పడితే వారికి తన ఆశీస్సులు ఉంటాయని. లేనట్లయితే తాను దూరంఉండవలసివస్తుందని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ప్రతిపక్షాలు తన విజ్ఞప్తిని పురస్కరించుకొని ఏడాది క్రితం బొంబాయిలో సమావేశమైనప్పుడే విలీనం గురించి నిర్ణయం జరిగి ఉండవలసిందని అనవసరంగా ఇంతకాలం వృథా అయిందని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఎన్నికలు జరిగితే సంపూర్ణ విప్లవ ఉద్యమాన్ని సస్పెండ్ చేయటం జరగవచ్చునని ఆయన సూచించారు. ఎన్నికలు కూడా పోరాట రంగమేనని తాను ప్రతిసారి అంటూనే ఉన్నానని ఆయన గుర్తుచేసారు.

ఎన్నికలకు సిద్ధంకావడానికి ప్రతిపక్షాలకు మరింతవ్యవధి ఇచ్చి ఉండవలసిందని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ జయప్రకాశ్ అభిప్రాయపడ్డారు.

ఎన్నికలు న్యాయబద్ధంగా. స్వేచ్ఛగా జరగడంకోసం అత్యవసరపరిస్థితిని. పత్రికలపై సెన్సార్‌షిప్‌ను ఎత్తివేయాలని. పౌరహక్కులను పునరుద్ధరించి. రాజకీయ ఖైదీలందరిని విడుదల చేయాలని ఆయన అన్నారు.

తన ఆరోగ్యస్థితిదృష్ట్యా ఎన్నికల ప్రచారంలో ఎక్కువగా పాల్గొనలేనని తాను కొన్ని ముఖ్యమైన చోట్లకు వెళ్ళి. కొన్ని ప్రకటనలు మాత్రం చేయగలనని ఆయన అన్నారు.

"అయితే సమయం చాలా తక్కువగా ఉన్నందువల్ల ప్రతిపక్షాలకు ఇది పెద్ద ఇబ్బందినే కలిగిస్తున్నది. నిర్ణయాధికారాన్ని ఈ విషయంలో మరింత విచక్షణాయుతంగా న్యాయం కలిగించే విధంగా వినియోగించిఉంటే బాగుండేది" "ఏదిఏమైనా ఎదుర్కొనక తప్పదు" అని శ్రీ మొరార్జీ అన్నారు.

లోక్‌సభను రద్దు చేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు జారీ

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

ఐదవ లోక్‌సభను రాష్ట్రపతి శ్రీ వఫ్రుద్దీన్ అలీ అహమద్ రద్దుచేశారు.

జనవరి 18వ తేదీగల రాష్ట్రపతి ఉత్తర్వులో ఇలా ఉన్నది: "రాజ్యాంగం 85వ ఆర్టికల్ రెండవ క్లాజులోని 'బి' సబ్‌క్లాజు ప్రకారం నాకుగల అధికారాలను వినియోగించుకొని నేను లోక్‌సభనుఇందుమూలంగా రద్దు చేస్తున్నాను".

లోక్‌సభను రద్దుచేసి కొత్తగా ఎన్నికలు జరిపించాలని ప్రధాని ఇచ్చిన సలహాను పురస్కరించుకొని రాష్ట్రపతి ఈ ఉత్తర్వు జారీచేశారు.

ఎన్నికలు మార్చినెలలో జరిగే అవకాశాలు ఉన్నాయి. 1977-78 సంవత్సరపు బడ్జెట్ ఆమోదం పొందేవరకు కేంద్ర ప్రభుత్వం ఖర్చుల నిమిత్తం సొమ్ము మంజూరు చేయడానికి మార్చి నెలాఖరులోగా లోక్‌సభ సమావేశం జరగవలసి ఉంటుంది.

జర్నలిస్టుల రెట్టింపు బాధ్యత గురించి ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

చట్ట సమ్మతమైన రాజకీయ కార్యకలాపాలను అనుమతించడానికి వీలుగా అత్యవసర పరిస్థితి నిబంధనలను సడలించడం జరుగగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు పునరుద్ఘాటించారు.

తమ గృహంలో ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విద్యార్థులతో మాట్లాడుతూ మళ్లీ అరాచకం. క్రమశిక్షణా రాహిత్యపు గత కాల పరిస్థితులు పునరావృతమయ్యే ప్రసక్తి లేదని ప్రధాని అన్నారు.

భారతీయ జర్నలిజంలో ఇన్నాళ్ళుగా వక్రపాతంతో కూడుకొన్న వార్తల ప్రచురణే ప్రధానంగా ఉన్నందువల్ల దేశ పరిస్థితినిగూర్చి ఒక సంతులనాత్మక దృక్పథం ఏర్పడకుండాపోయిందని ప్రధాని అన్నారు.

ప్రజలలో కొత్త ఆలోచనలు కల్పించి ప్రచారం చేయడానికి పత్రికలెంతైనా కృషి చేయవచ్చునని ఆమె అన్నారు.

పత్రికా రచయితలు పౌరులుగాను పాత్రికేయులుగా నూరెండు విధాలుగా తమ ధర్మాన్ని నిర్వర్తించవలసి ఉంటుందని దేశంలో విశ్వాసంతో కూడుకున్న వాతావరణాన్ని కల్పించడంలో తమపై గల బాధ్యతను జర్నలిస్టులు విస్మరించడానికి వీల్లేదని ఆమె అన్నారు.

ఉత్తమ జర్నలిస్టు సత్యాన్వేషి. దేశానికి ప్రయోజన కరమైన సత్యాన్ని అన్వేషించడమే అతని ధర్మమని ఆమె అన్నారు.

రేపే మ్యాట్నీతో బ్రహ్మాండమైన పునఃప్రారంభం

ఎన్. ఎ. టి వారి గొప్ప పౌరాణిక చిత్రం:

పాండురంగ మహాత్యం

(భక్త పుండరీకుని కథ) (సరిక్రొత్త కాపి)

దర్శకత్వం: కె. కామేశ్వరరావు
నిర్మాత: త్రివిక్రమరావు

తా॥ ఎన్. టి. రామారావు, అంజలి, బి. సరోజాదేవి, నాగయ్య, బాలకృష్ణ, శివరావు, పద్మనాభం.

బసంత్
(హైదరాబాద్)

రోజూ 3 ఆటలు :
2-30, 6-00, 9-30 గం॥లు

—పి. ఎస్. ఆర్. పిక్చర్స్ రిలీజ్

అత్యయిక స్థితి ఎత్తివేయాలని సిపిఐ విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 19

పార్లమెంటును రద్దుచేసి తిరిగిఎన్నికలు మార్చిలో జరుపడానికి ప్రధాని గైకొన్న నిర్ణయంపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కౌన్సిల్ కార్యదర్శి హర్షం ప్రకటిస్తూ మామూలు ప్రకారం ఎన్నికలు జరుగవలసిందేనని తాము మొదటినుండి కోరుతూనే ఉన్నాం కాబట్టి ఈ నిర్ణయం తమకు సంతోషాన్నే కలిగించిందన్నారు. స్వేచ్ఛాయుతమైన వాతావరణమేర్పరచడానికి అత్యవసర పరిస్థితిని తొలగించాలని ఆయన కోరారు. ప్రజాస్వామిక దేశభక్తి ప్రపూరితశక్తుల సమైక్యతకు ఈ ఎన్నికలు దారితీయాలని, తద్వారా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బలపడాలని ఆయన తమ ఆకాంక్షను ప్రకటించారు.

గోరే విజ్ఞప్తి

పుణే, జనవరి 19 (సమాచార్)

రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ప్రతిపక్షాలు విలీనీకరణను త్వరితగతిని పూర్తి చేసుకోవాలని సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎస్. జి. గోరే అన్నారు.

ఎన్నికల కోసం ఇచ్చిన సమయం చాలా తక్కువ, చాలదు అని కూడా శ్రీ గోరే అన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిని సడలించడానికి దారితీసే ఏ చర్యనైనా తాను హర్షించగలనని శ్రీ గోరే అన్నారు.

—: ముఖ్య ప్రకటన :—

అనన్య సామాన్యమైన ప్రేక్షకుల రద్దీని నివారించుటకు "శాంతి థియేటర్"లో జనవరి 21, 22, 23 (శుక్ర, శని, ఆదివారము) తేదీలలో కూడా ఉదయం 10-00 గంటకు మార్నింగ్ షోలు నిర్వహింపబడును. ఈ ఆటలకు అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును.

శాంతి షామ్ కమల్ ప్యారడైజ్

ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్	ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్	హైదరాబాద్	ఎయిర్‌కూల్డ్, సికింద్రాబాద్

శాంతి: 23-1-77 ఆదివారంవరకు రోజూ 4 ఆటలు: ఉ॥ 10-00, 2-00, 6-00, 10-00
షామ్, కమల్, ప్యారడైజ్: రోజూ 3 ఆటలు:
కమల్, షామ్: 1-00, 5-15, 9-30 గం॥కు
ప్యారడైజ్: 2-00, 6-00, 10-00 గం॥కు
అడ్వాన్స్ బుకింగ్: అన్ని థియేటర్లలోను పై తరగతులకు కలదు.
శాంతి: ఉ॥ 11 నుండి 1 వరకు సా॥ 2-30 నుండి 4-30 వరకు.
షామ్, కమల్, ప్యారడైజ్: ఆటల సమయములో
గమనిక: షామ్ థియేటర్‌లో 2వ వారం కూడ ప్రదర్శింపబడును.

— జి. సదానంద్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్

పంచాంగం

గురువారం, జనవరి 20

వ్యక్తిశ్రీ చాంద్రమాన సలవాను సంవత్సర మాఘ శుక్ల పాడ్యమి సాయంత్రం గం. 5-52 నిముల వరకు తదుపరి విదియ శ్రవణం రాత్రి గం. 1-45 నిముల వరకు. తత్పాత ధనిష్ఠ. వర్జ్యం సూర్యోదయాత్పూర్వం గం. 6-38 నిముల నుండి ఉదయం గం. 8-05 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము.

ఉదయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, గృహనవతియందు మార్పులకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, బహిరంగ సభలకూ శుభము కాదు.

వ్యాపారరంగం:- పెండి బంగారములు స్థాపకులు. షేర్ల ధర తగ్గును. నూనె లు, నూనెగింజలు, వ్రత్తి, జనసార యథాతథముగానుండును.

ఆంధ్రభూమి

గురువారం, జనవరి 20

పరిస్థితి వేళలో సముచిత నిర్ణయం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రాజకీయచతురిమ, సమయజ్ఞత, సాటిలేనివని ఇంకొకసారి రుజువైంది:— ప్రస్తుత లోక్‌సభను రద్దుచేసి వచ్చే మార్చిలో ఎన్నికలు జరిపించడానికి ఆమె నిర్ణయించారు. రాష్ట్రపతికి ఆవిధంగా సలహాఇవ్వడం. ఆయనలోక్‌సభను అధికారికంగా రద్దుచేయడం జరిగిపోయాయి:— ప్రధాని నిర్ణయం అధికారపీఠాలకు సన్నిహితంగా ఉన్నవారికికూడా కొంతఆశ్చర్యం కలిగించిందని చెప్పాలి:— ఢిల్లీలోనూ, వివిధ రాష్ట్రాల రాజధానులలోనూ అభిజ్ఞులు కొందరు కొన్నివారాలనుండి తమ సమయం గురించి ఆలోచించిన మాటలు వాస్తవమైతే లోక్‌సభ ఎన్నికలు రావచ్చునని ఆలోచన వారికెందుకో స్ఫురించింది:— వాళ్ల ఆధారాలు వాళ్లకేవో ఉన్నట్లున్నాయి:- అయితే ఇదమిత్థంగా ఎవ్వరికీ ఏదీ తెలియదు:— చివరి నిమిషంవరకు ప్రధాని తన ఆలోచనలను ఎవరితోనూ పంచుకోలేదు:— సలహాలడిగి ఉండవచ్చును, కొందరు ముఖ్యులతో సంప్రదింపులు జరిపి ఉండవచ్చును:- దేశంలో రాజకీయ వాతావరణం గురించి అధికారులు ఎప్పటికప్పుడు పంపించే నివేదికలను ఆమె నిశితంగా పరిశీలిస్తూనే ఉంటారు:- అయినప్పటికీ ఇప్పట్లో ఆమె ఒక నిర్ణయానికి వస్తారని ఎవరూ ఊహించలేక పోయారు:— శ్రీ వై. బి. చవాన్ గారు కేంద్రంలో చాలా సీనియర్ మంత్రి:- నిన్నగాక మొన్న ఆయన రుమేనియా, చెకోస్లొవేకియా దేశాలలో పర్యటించడానికి బయలు దేరివెళ్లారు:- పెద్ద పర్యటనకార్యక్రమాన్నే వేసుకున్నారు:—రుమేనియా రాజధాని బుకారెస్టులో ఉండగానే ఆయనకు ప్రధాని నిర్ణయం వార్త అందింది:— అంతటితో తన పర్యటనకు స్వస్తి చెప్పి చెకోస్లొవేకియాలో కార్యక్రమాలను రద్దుచేసుకొని హుటాహుటిన బయలుదేరి ఢిల్లీ వచ్చారు:- దీన్నిబట్టి ఒకటిఅనిపిస్తోంది:- ప్రధాని ఇంత త్వరగా ఒక నిర్ణయానికివస్తారని ఆయనకు కూడా తెలియదన్నమాట:-

ఇంత ముఖ్యాతిముఖ్యమైన విషయంలో తుది నిర్ణయం ప్రధానిదే. ఎవరితో ఎటువంటి సంప్రదింపులు జరిపినా తన మనస్సులోని భావాలను గోప్యంగా ఉంచుకోవడం తప్పనిసరి:— వ్యవహారాన్ని సమగ్రంగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాతగాని ఇతరులకు తెలియనివ్వకూడదు:— అందుకే ప్రధాని అలా వ్యవహరించారు:-లోక్‌సభను ఎప్పుడు రద్దుచెయ్యాలో, జనరల్ ఎన్నికలు ఎప్పుడు జరిపించాలో నిర్ణయించే అధికారం ప్రధానికి తప్ప మరెవ్వరికీ లేదు:- ఒకరకంగా ఇది మహాత్తర నిర్ణయం:- ఆమె ప్రధానిపదవి 1966 జనవరి 19వ తేదీన స్వీకరించారు:- అనగా మంగళవారంనాటికి 11సంవత్సరాలు పూర్తి అయ్యాయి:- సరిగా అదేరాత్రి ఆమె రేడియో ద్వారా ప్రసంగిస్తూ తన నిర్ణయాన్ని దేశానికి తెలియజేశారు:- అది యాదృచ్ఛికం కావచ్చును, కాకపోవచ్చును:. అయితే ఆ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె పార్లమెంటుకి ప్రజాస్వామ్యవ్యవస్థ పరిరక్షణకు పునరంకితమైనట్లు ప్రజలకు తెలియజేశారు:- ఆమె తన ప్రసంగంలో పేర్కొన్నట్లు అంతిమాధికారం ప్రజలది:- ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు దేశపాలనాధికారం ప్రజల సమ్మతిద్వారా సంక్రమిస్తుంది:— నిజానికి నిన్న రద్దైన లోక్‌సభ పదవీకాలం 1976 మార్చి నాటికి ముగిసింది:— అయితే ఒక్కొక్క సంవత్సరం లెక్కన దాని పదవీ కాలాన్ని రెండు సార్లు పొడిగించారు:- అనగా చట్టం ప్రకారంచూస్తే నిన్నటిలోక్‌సభ పదవీకాలం 1978 మార్చిదాకా ఉంది:- అయినప్పటికీ దానిని రద్దుచేసి తిరిగి ప్రజామోదాన్ని ఎన్నికల ద్వారా పొందడానికి ప్రధాని నిశ్చయించారు:— ప్రజలపట్ల ప్రధానికున్న అచంచల విశ్వాసానికి ఇదొక తార్కాణం:-

లోక్‌సభ ఎన్నికలకు ఇక సన్నాహాలు ప్రారంభం అవుతాయి:- కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలపట్ల విముఖంగా ఉందన్న అపప్రథ ఇంతటితో తొలగిపోయింది:- అత్యవసర పరిస్థితి పురస్కరించుకొని విధించిన ఆంక్షలను క్రమంగా సడలిస్తున్నట్లు, నాయకులను నిర్బంధంనుండి విడుదలచేస్తున్నట్లు, ప్రధాని తెలియజేశారు:- మిగిలిన రాజకీయ నాయకులనూ, కార్యకర్తలనూ అందరినీ వెంటనే విడుదల చేస్తారు:- ప్రతిపక్షాల వారు తమ పాలసీలను, ఆశయాలనూ వివరిస్తూ ప్రజాస్వామ్య నియమావళి పరిధిలో ప్రచారం చేసుకొనడానికి ఎటువంటి అవరోధాలూ ఉండవు:- అయితే దౌర్జన్యాన్ని హింసాత్మక చర్యలనూ ఉద్యమాలనూ వ్యక్తిగత దూషణలనూ ప్రతిపక్షాలవారు ఇకనుండి సంపూర్ణంగా విడనాడాలని ఆమె స్పష్టీకరించారు:- ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడి ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరగడానికి అనువైన వాతావరణాన్ని ప్రతిపక్షాలవారుకాపాడాలి:- ప్రధానిచేసిన హెచ్చరికలన్నీ నిరాక్షేపణీయమైనవి:— తన వంతు కర్తవ్యాన్ని ఆమె నిర్వహించారు:- అంచేత ప్రతిపక్షాలవారుకూడా బాధ్యతాయుతంగా ప్రవర్తించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యవిలువలకు కట్టుబడి ఉంటే అంతా సాఫీగా జరిగిపోతుంది:- ఇక నుండి కొత్త అధ్యాయం ప్రారంభం కావాలన్నది ప్రధాని ఆకాంక్ష:- ఎన్నికలు మార్చినెల ఎంతో అనువైనదిః- వ్యవధి తక్కువ అని కొందరనవచ్చుః- ఢిల్లీఅభిజ్ఞుల అంచనా ప్రకారం ఎన్నికలు 16, 17, 18 తేదీలలో జరుగుతాయి:— సుమారు రెండు మాసాల వ్యవధి ఉంది:— కనుక పర్వాలేదు:- ఎన్నికలలో పాల్గొనేవారందరూ చురుకుగా తమ ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలి:- బహుశా రెండుమూడువారాల తర్వాత నుండి ఎన్నికల ప్రచార కోలాహలం ప్రారంభం కావచ్చు:— ప్రధాని నిర్ణయాన్ని దేశంలోని రాజకీయ పార్టీలవారందరూ హర్షించారు:- అది సహజం:- ఎందుకంటే సరియైనవేళలో ఆమె సముచితమైన నిర్ణయం తీసుకున్నారు:-

చేనేత కార్మికులకు అపూర్వ పథకం

(1వ పేజీ తరువాయి)

ఎవరి ఇళ్ళలో వారుఅమర్చుకొనినరుపుకోవచ్చునిజాతీయచెక్కుబైల్‌కార్పొరేషన్‌మరమగ్గాలపై తయారుచేసే వస్త్రాన్ని తెలుపుచేయడం "బ్లీచింగ్" నాణ్యతనుబట్టి వర్గీకరించడం మొదలగు పనులనుచేసిలోన్పడవచ్చునని మంత్రి తెలిపారు.

మరమగ్గాలను నెలకొల్పడానికి అవసరమైన నిధులను సమకూర్చే విషయాన్ని ప్రస్తావిస్తూ మంత్రి శ్రీ కె. వి. కేశవులు మిల్లులు సాలీనా ఉత్పత్తిచేయాల్సిన 80 కోట్ల చదరపు మీటర్ల కంట్రోల్ వస్త్రంలో 25 శాతం చేనేత రంగానికి కేటాయించారని ఈ 20 కోట్ల చదరపు మీటర్ల వస్త్రానికి, మీటరుకు రూపాయి చొప్పున ఇచ్చే సబ్సిడీ సాలీనా 20 కోట్లపుతుందని మిల్లులు తయారు చేసే 60 కోట్ల చదరపు మీటర్ల వస్త్రంపై మీటరుకు 140 పైసల నష్టం వస్తున్నదని ఇందులో 35 పైసలు కేంద్ర ప్రభుత్వం మిగతా 75 పైసలు మిల్లులు భరిస్తున్నాయని కేంద్రం ఈ విధంగా సాలీనా ఇచ్చే మొత్తం 21 కోట్ల రూపాయలవుతుందని తెలిపారు. మిల్లులు మీటరుకు 75 పైసల చొప్పున శాశ్వతంగా నష్టాన్ని భరించే బదులు అవి మరమగ్గాలు ప్రవేశపెట్టడానికి మీటరుకు 60 పైసల చొప్పున సాలీనా 30 కోట్ల రూపాయలవుతాయి. ఈ విధంగా సాలీనా 61 కోట్లు 5 ఏళ్ళకు 305 కోట్ల రూపాయలవుతాయి. దీనికి తోడు బ్యాంకులు ఇతర ఆర్థిక సంస్థల నుండి 145 కోట్లు లేక 200 కోట్ల రూపాయల రుణాలను తీసుకొని 500 కోట్ల రూపాయలను ఐదేళ్ళలోగా మరమగ్గాల కొనుగోలుకు ఖర్చు పెట్టవచ్చు ఒక్కొక్క మరమగ్గం ఖరీదు 5 వేలరూపాయలవుతుంది. మొత్తం పదిలక్షల మగ్గాలు సహకార రంగంలోని నేత మగ్గాల స్థానే ప్రవేశపెట్టడానికి చాలును.

దేశంలో 30 లక్షల చేనేత మగ్గాలున్నాయని అంచనా. వీనిలో అస్సాంలోకల 5 లక్షల మగ్గాలు కేవలం గృహావసరాలకు అనగా ఇంటి వారికి కావలసిన వస్త్రాలు నేయడానికే ఉపయోగించేవి. మరో ఐదు లక్షల మగ్గాలు వ్యవసాయం మొదలయిన ఇతర వృత్తులు చేసుకొనే వారు నేతను ఉపవృత్తిగా చేసుకొని వాడుకొనేవి, మరో ఐదు లక్షలు కంచి, బనారస్, వెంకటగిరి, పోచంపల్లి, గద్వాల పైఠాన్, చెక్, లుంగీలు మొదలయిన చేనేత పనితనంకల ఎగుమతి చేయగల వస్త్రాల తయారీకి ఉపయోగించేవి, ఈ విధంగా 15 లక్షల మగ్గాలు పోగా మిగతా పది హేను లక్షలలో చాలా భాగం జూటక మయినవి, చేనేత వృత్తిలో కలవారు ఈ వృత్తి లాభసాటిగా లేక వదలి వేసినవి తయారయ్యాయి. ఇవన్నీపోను 10 లక్షల మగ్గాలు నికరంగా తేలగలవని అంచనా. వీనిస్థానే ఐదేళ్లలో అంచెలవారీగా మర మగ్గాలను ప్రవేశ పెట్టవచ్చు. వచ్చే ఐదేళ్లలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా కూడా సాధ్యం కాగలదు.

కుంభమేళా యాత్రికులకు చక్కని ఏర్పాట్లు

హైదరాబాద్, జనవరి 19

సుప్రసిద్ధ ఆధ్యాత్మిక ప్రచారకులు శ్రీ కందాల కృష్ణమూర్తి కుంభమేళా సందర్శించి వచ్చిన తర్వాత ఒక పత్రికా ప్రకటన చేస్తూ మకరసంక్రాంతిరోజున సుమారు 50లక్షలకుపైగా త్రివేణీసంగమం వద్ద స్నానం చేశారని యాత్రికులకు ఏవిధమైన ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం చక్కని ఏర్పాట్లు చేసిందని తెలియజేశారు ప్రయాగ, అలహాబాదు, త్రివేణీ క్షేత్రమైన సుండి సంగమం సమానదూరంలో ఉంటుందనీ కొంతదూరం రిక్షాలో వెళ్ళి అక్కడి నుండి సంగమం దాకా కాలినడకన వెళ్ళవచ్చునని ఇటార్సీ నుండి ఈ క్షేత్రమ్ అనేక క్రైయిస్లు ఉన్నాయని వసతి భోజనాలకు ఎట్టి ఇబ్బందులు లేవనీ కప్పుకోవడానికి మాత్రం రెండుమూడు రగ్గులు తీసుకెళ్లాలని ఆయన యాత్రికులకు సూచించారు. అక్కడినుండి చాలా దగ్గరలోఉన్న బనారస్ (కాశీ)లో కూడా ఏర్పాట్లు చాలా చక్కగా చేశారని ఆయన తెలిపారు. స్త్రీలు, పురుషులు, సులభంగా కుంభమేళా సందర్శించి రావచ్చునని పేలాది పాడువులను దర్శించుకోవచ్చునని, ఆయన అన్నారు.

స్వామిరామానందతీర్థసంస్థ జాతీయ సమైక్యతా పథకం

హైదరాబాద్, జనవరి 19 (సమాచార్)

జాతీయ సమైక్యతను స్థూలమైన భావాన్నిబట్టిగాక విస్తృతమైన అర్థంలో సాధించాలన్న ఆశయంతో నగరంలోని "స్వామిరామానందతీర్థ సామాజిక-ఆర్థిక పరిశోధన, జాతీయ సమైక్యతా సంస్థ" ఒక కార్యక్రమం రూపొందిస్తున్నది.

ఐదు భాషలకు చెందినవారు నివసిస్తుండిన పూర్వహైదరాబాద్ రాష్ట్ర ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని మొదట చేపట్టారు.

పైసంస్థ అధ్యక్షుడయిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి. నరసింహారావు నేడీవిషయాన్ని ఇక్కడ విలేకరుల సమావేశంలో తెలియపరచారు. భారతీయుల ఏకత్వాన్ని కనుగొనడానికి ప్రయత్నించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆయన అన్నారు.

తెలుగు, కన్నడ, మరాఠీ, ఉర్దూ-హిందీ భాషలవారు నివసిస్తుండిన పూర్వ హైదరాబాద్ రాష్ట్రానికి ఒక విలక్షణమైన ఏకత్వం ఒకటి ఉందేదని శ్రీ నరసింహారావు అన్నారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ తర్వాత వారిమధ్య అంతరం ఏర్పడిందని, అయినప్పటికీ తిరిగి సంబంధాలు నెలకొనజేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

జాతీయ సమైక్యత అంటే కేవలం ఒకే దేశం ఒకే సంస్కృతి కలిగి ఉండటం వంటివి మాత్రమే కాదని, అన్ని ధర్మాల లక్షణాలు, వ్యవహారాలలో అంతస్సూత్రం ఒకటి ఉంటుందనిఅదీఒకసూత్రంకావడమే జాతీయ సమైక్యత పరమార్థమని శ్రీ నరసింహారావు అన్నారు. వేర్వేరు వర్గాలు, భాషలు, ప్రాంతాలవారి మధ్య విభేదాలు లేకపోవడమో, లేక విభేదాలు ఏర్పడినా తిరిగి కలిసిపోవడమో సమైక్యత అని భావించడం జరుగుతున్నదనీ, కానీ పైన సూచించిన అంతస్సూత్రాన్ని కనుగొని దానిని పెంపొందించడం జాతీయ సమైక్యత అసలుఅర్థమని ఆయనఅన్నారు.

స్వామిరామానంద తీర్థ జాతీయ సమైక్యతా సంస్థను, స్వామిరామానందతీర్థ స్మారకసంస్థలో ఒక భాగంగా నెలకొల్పుతారు. ఈ స్మారకసంస్థను బేగంపేటలో స్వామీజీసమాధిగలచోట రెండున్నర ఎకరాల స్థలంలో 14 లక్షలరూపాయలఅంచనా వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ సంస్థలో ధ్యానానికి, ప్రార్థనకు కలిపి ఒకమందిరం గ్రంథాలయం, సాంస్కృతిక విభాగం వగైరా ఉంటాయి.

స్వామీజీ ఐదవ వర్ధంతి సందర్భంగా ఈనెల 22, 23 తేదీలలో స్మారకోపన్యాస కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని, కర్ణాటక గవర్నర్ శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం జరుపుతారని శ్రీ నరసింహారావు చెప్పారు

కుందేళ్ళ చోరీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

ఇళ్ళలోనుండి దుకాణాలలోను కొంగతనాలు జరుగుతున్నాయి. బస్సులు, రైళ్ళలో చోర్యాలు సాగిపోతున్నాయి. చివరికి విద్యాలయాల ప్రయోగశాలలోని జంతువులు కూడా అదృశ్యమవుతున్నాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయం జన్యుశాస్త్ర విభాగంలోని ఆరుకుందేళ్ళను ఆదివారంనాటి రాత్రి ఎవరో దొంగిలించారు. అధికారులు ఈ వివరాలన్ని పోలీసులకు ఫిర్యాదు చేసారు. పోలీసులు ఆ కుందేళ్ళ దొంగ కోసం గాలిస్తున్నారు.

రోడు ప్రమాదంలో పెంటయ్య మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

సాంఘిక సంక్షేమం, ఉపాధీకార్మిక సంయుక్త కార్యదర్శి శ్రీ బి. కె. పెంటయ్య నేటి ఉదయం నారాయణగూడ పై. ఎం. సి. ఏ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన వయస్సు 55 సంవత్సరాలు.

కుటుంబము నడుపుతున్న స్కూటర్ మీద సచివాలయానికి వెళ్తున్నప్పుడు శ్రీ పెంటయ్యకు ఈ ప్రమాదం సంభవించింది. ఎనక వస్తున్న ఒక లారీని చూసి ఆయన భయపడి నడుస్తున్న స్కూటర్ పైనుండి క్రిందికి దూకారని పోలీసులు చెప్పారు. నేలమీద పడడంతోనే ఆయనకు బలమైన దెబ్బలు తగిలాయి. అసుపత్రికి తీసుకువెళ్తుండగా దారిలోనే మరణించారు.

శ్రీ పెంటయ్య సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి ఇంతకు ముందు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా పనిచేసారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లా కలెక్టర్‌గాఉన్న శ్రీ నాగిరెడ్డింకు ఆయన మామఅవుతారు.

రాష్ట్ర హౌస్‌టింగ్, హరిజన సంక్షేమశాఖల మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ శ్రీ పెంటయ్య మృతిపట్ల నేడొక ప్రకటనలో సంతాపం వెలిబుచ్చారు.

శ్రీ పెంటయ్య నిజాయితీగల అధికారి అని, దుర్బల వర్గాల వారి పేదకు అహరహం క్రమించిన వారని మంత్రి నివాళి అర్పించారు. ఆయన మరణంతో తాను వ్యక్తిగతంగా ఒక ప్రాణమిత్రుణ్ణి, తన శాఖకు సంబంధించి ఒక మంచి అధికారిని కోల్పోయానని శ్రీ మహేంద్రనాథ్ అప్రకటనలో పేర్కొన్నారు.

కేంబ్రిడ్జి ప్రొఫెసర్

హైదరాబాదు, జనవరి 19

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎరిక్‌స్టోక్స్ న్యూట్రేపు ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తాడు. "ఆధునిక భారతీయ చరిత్రపైతొలుకుగల అవగాహన" "ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి కోహదంచేసిన వ్యాపసాయిక సమస్యలు" అనే అంశాలను గురించి ఆయన ప్రసంగిస్తాడు కార్యకర్తలకు హితవు చెప్పారు.

ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తల రాజకీయశిక్షణా శిబిరంలో నేడు ప్రసంగిస్తూ శ్రీ అంజయ్య పైవిధంగా అన్నారు.

సోవియట్ రష్యాతో స్నేహ సంబంధాలను భారతదేశం తప్పక కొనసాగిస్తుంది. ఈసంబంధాలు భారత దేశానికి అవసరమే కాని దేశంలో అంతరంగికంగా కమ్యూనిస్టుల విధానాలు, ప్రవర్తన జాతి త్రయస్సుకు భంగకరంగా ఉంది అని ఆయన అన్నారు భారత సోవియట్ సాంస్కృతిక సంఘం (ఇస్కస్) వంటి సంఘాలనుండి కాంగ్రెస్ వాదులు పైకొలగాలనీ అంతగా అవసరమైతే కాంగ్రెస్ వాదులు వేరుగా భారతీయ సోవియట్ మైత్రిసంఘాలు నెలకొల్పాలనీ ఏ సంఘాలలోకూడా కమ్యూనిస్టులతోకలసి పనిచేయరాదని శ్రీ అంజయ్య సూచించారు.

ఓటర్లజాబితాలనుకొని వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి కృషిచేయాలని కాంగ్రెస్ వాదులను ఆయన కోరారు.

మెంగల్ సరాయ్ మృతుల సంఖ్య 25కు పెరుగుదల

కలకత్తా, జనవరి 19 (సమాచార్)

మొగల్‌సరాయ్ రైల్వేస్టేషనువద్ద నిన్న సంభవించిన రైలుప్రమాదంలో మృతుల సంఖ్య నేడు 23 నుండి 25కు పెరిగింది. మొగల్‌సరాయ్, వారణాసి ఆస్పత్రులలో మరొక 50 మంది చికిత్స పొందుతున్నట్లు తూర్పు రైల్వేశాఖ ఒకప్రకటనలో తెలియజేసింది.

బి.ఏ (రెగ్యులర్)పార్టుII పరీక్షా ఫలితాలు

HYDERABAD, Jan. 19
Results of B.A. Part—II (Regular) Examination of Osmania University held in October/November, 1976.

Following is the provisional list of successful candidates:

FIRST DIVISION

17029 — C. Narsimulu, s/o Papaiah, Nizam College.

SECOND DIVISION

15255 15494 15634 83 15773 15803 12 15907 48 51 77
16173 16202 38 40 16323 25 16463 16571 16703 74 16890 16925 36
17007 19 22 24 17151 71 17261 87 88 and 17333

PASS DIVISION

15002 36 52 15115 28 15244 50 85 15318 19 70 91 15408 27 38 47 15519 28 52 54 56 96 15606 07 08 10 14 17 18 22 76 82 85 90 15741 50 79 15804 05 11 14 15 18 35 73 15902 36 37 38 39 53 73 76 78 82
16063 71 89 16176 16201 03 36 46 47 79 90 91 92 16328 16443 72 16534 16603 73 88 16743 71 75 78 16800 17 20 34 64 16910 42
17012 14 61 84 85 17112 65 17246 85 17319 28 31 32 35

Following candidates have passed in subject(s) only:

15004 05 06 07 10 11 13 14 15 16 17 19 21 39 40 41 43 45 51 57 62 64 65 67 71 73 82 84 88 91 94 97
15114 16 17 25 29 33 34 36 37 40 41 42 45 46 47 56 58 59 62 66 67 70 71 75 76 95 96 97
15205 07 08 09 10 12 13 30 31 32 34 36 37 48 49 57 59 60 61 62 67 69 70 71 72 73 74 75 81 89 94 95 96 97
15300 01 02 24 25 26 27 29 30 32 37 39 41 45 46 48 49 50 51 63 66 67 68 69 71 74 77 78 80 81 82 92 93
15401 02 03 05 06 07 10 13 15 21 22 33 39 46 51 52 53 55 56 57 58 59 60 61 63 64 68 69 71 75 77 78 79 80 81 82 83 85 95 98
15502 15 16 18 27 29 33 34 36 39 41 42 43 60 61 62 63 65 68 77 81 82 84 85 86 87 99
15601 02 03 04 09 13 19 20 21 26 27 40 41 42 45 47 48 49 52 57 59 61 84 86 92 94 99
15703 05 08 09 11 13 14 15 16 17 18 19 23 26 29 31 32 33 48 49 53 54 59 60 71 74 82 83 87 88 89 91 93
15802 19 31 32 33 40 41 45 47 48 51 55 61 79 81 82 83 84 97 98 99
15900 03 04 06 10 11 15 16 18 20 21 22 23 33 34 35 44 47 49 52 56 57 59 60 62 64 69 71 74 80 81 89 94 95 96 98 99
16000 01 11 19 22 25 32 33 35 36 37 38 40 43 47 48 50 51 52 53 54 56 72 73 74 75 80 82 92 93 94 95 97 98 99
16100 02 03 04 05 06 07 08 21 26 27 31 33 38 39 42 44 47 49 52 53 55 56 57 58 59 60 61 62 64 65 72 74 75 80 81 82 84 85 86 87 88 89 90 91 92 93 94 96
16204 05 06 07 12 13 15 16 18 20 21 22 23 33 34 39 41 43 48 49 51 52 53 57 58 60 61 66 67 70 74 75 77 78 80 87 89 93 94 96 97 98.
16301 04 05 06 07 08 11 21 22 29 32 36 38 41 43 44 45 46 51 53 54 58 59 60 62 63 64 65 70 74 75 77 80 84 87 89 92 93 94 95 96.
16401 05 08 10 11 12 17 18 21 22 23 26 27 28 30 31 32 33 34 37 38 39 42 46 60 61 66 68 69 70 77 82 85 86 87 88 91 93 98 99.
16502 03 04 05 08 09 15 16 17 18 21 22 23 24 26 29 30 31 33 35 38 39 41 45 46 48 49 50 52 53 55 58 59 60 61 63 73 74 75 76 78 81 83 84 85 86 87 88 89 92 93.
16604 06 07 08 10 12 13 25 28 30 32 42 44 46 47 49 52 54 55 57 58 59 61 72 75 76 79 80 85 93.
16704 07 16 17 19 23 24 25 31 32 42 44 47 54 55 56 61 62 64 65 67 81 82 84 85 87 88 89 90 92 94 96.
16801 03 04 05 09 10 16 19 21 23 25 29 35 36 38 41 44 45 46 48 49 50 53 61 63 65 67 68 69 70 82 94 96 99.
16909 21 22 23 27 32 33 34 35 37 38 40 45 47 48 51 65 70 74 75 77 79 80 83 85 86 87 88 91.
17010 13 15 17 18 21 26 31 34 37 38 41 42 44 45 46 49 53 64 66 68 69 70 71 82 86 94 96 99.
17102 04 06 11 20 23 25 28 29 30 32 35 36 37 38 39 40 41 42 53 54 55 63 64 69 72 74 75 78 80 83 85 91.
17200 01 02 03 05 07 09 10 21 22 24 25 26 28 32 44 49 54 55 58 60 63 65 75 76 81 91.
17303 04 05 07 10 15 16 21 36.

The results of the following Roll Nos. are with-held for want of fee challans/Documents etc., they are advised to contact the Principals of the concerned Colleges and clear the objections. The Principals are requested to send immediately the clearance letter for the objections raised by the Controller.

Roll Nos. 15191 15320 15338 15343 15344 15375 15383 15643 15660 15672 15792 15817 16023 16128 16134 16231 16264 16282 16591 16609 16611 16627 16924 17027 17052 17060 17095 17232 17283 17296 and 17297.

The candidates with the following Roll Nos. are advised to contact the Principals of their respective Colleges after 1-2-1977 with regard to their results.

Roll Nos. 16842 17124 17235.

he results of the following candidates will be announced later.

Roll Nos. 15102 15223 15364 15525 15775 15834 16068 16085 16086 16087 16090 16110 16244 16350 16352 16678 16826 16891 16901 16902 17027 17095 17198 17233.

కమ్యూనిస్టులతో పొత్తుకూడదని కాంగ్రెస్‌వాదులకుఅంజయ్యహితవు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 19

కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రధాని ఇందిరాగాంధీ విధానాలను ఖండ్గంగా అర్థం చేసుకొని వాటి పట్ల దృఢ విశ్వాసంతో పని చేయాలనీ జనసంఘం కమ్యూనిస్టు పార్టీల సామ్యభావి పదలనుండి ఏజంట్లనుండి దూరంగా ఉండాలని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు కాంగ్రెస్

ఓరుగా కు యు. పి. హిందీ ఇన్‌స్టిట్యూట్ సభ్యత్వం

హైదరాబాద్, జనవరి 19 (సమాచార్)

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం స్థాపించిన హిందీ ఇన్‌స్టిట్యూట్‌లో సభ్యత్వానికి చెందిన అర్హులిస్టు శ్రీ బి. ఏ. ఓరుగాను సభ్యునిగా నియమించారు.



మూడవ క్రికెట్ టెస్టులో ఇండియా పరాజయం

మద్రాస్, జనవరి 19 (సమాచార్)

ఇంగ్లాండుతో ఇక్కడ చిదంబరం స్టేడియంలో జరిగిన మూడవక్రికెట్ టెస్టులో ఇండియాసేడు 83 పరుగులకే అన్ని వికెట్లు కోల్పోయి 200 పరుగుల తేడాతో ఓడిపోయింది.

నిన్న ఆటముగిసేవేళకు మూడు వికెట్ల నష్టానికి 45 పరుగులుచేసిన భారతజట్టు నేడు తక్కిన ఆరు వికెట్లను కలిపి 38 పరుగులు మాత్రంచేయగలిగింది. ఈ ఆరు వికెట్లు 89 నిముషాలలో పతనమయాయి.

స్వదేశంలో భారతజట్టు ఇంత తక్కువ పరుగులోగడప్పన్నదూచేయలేదు.1965లో బొంబాయిలో న్యూజీలాండ్‌లో జరిగిన టెస్టులో చేసిన 102పరుగులు దాంతవరకు రికార్డుగా ఉండేది. భారత జట్టునేడు కొత్త రికార్డును సాధించుకొన్నది

ప్రస్తుత టెస్టు పరంపరలో ఇప్పటికి జరిగిన మూడు మాటేలోకూడా ఇండియా ఓడిపోయింది. ఢిల్లి టెస్టులోనే ఇన్నింగ్స్ తేడాతో, కలకత్తా టెస్టులో పదివికెట్ల లబ్ధితో ఈటెస్టులో 200 పరుగులతో గెలుపొందిన ఇంగ్లాండుకు రజ్బరు కూడా దక్కింది. 1974లో ఇంగ్లాండులో జరిగిన మూడు టెస్టులనుకూడా గెలిచిన ఎం.సి.సి. వద్ద ఇప్పటికేగల రజ్బరును భారతజట్టు సాధించుకోలేకపోగా కనీసం ఈ టెస్టు పరంపరనూ డ్రాకూడా చేయలేకపోయింది.

గత రెండు టెస్టులలోవలె నేడు ముగిసిన టెస్టులో సైతం బ్యాటింగ్ బైపల్యం వల్లనే భారతజట్టు పరాజయం పొందింది. వికెట్లనుండి ఎడంగాపోతున్న బంతులను కొట్టడానికి అనవసరంగా ప్రయత్నించడంతో కొన్నివికెట్లు నష్టపయ్యాయి. అన్నిటికీమించి వారు గుండె దిటవు కోల్పోవడంతో ఆట చేయజారిందని పరిశీలకులు వ్యాఖ్యానించారు.

తుదిస్కోరు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ఇంగ్లాండు 262,185(తొమ్మిది వికెట్లకు)

ఇండియా 164

రెండవ ఇన్నింగ్సులో గవాస్కర్ 24, వెంగ్‌సర్కార్ (మధ్యలో విరమించుకొన్నారు) ఒకటి, మొహిందర్ 12, విశ్వనాథ్ 6, ప్రసన్న సున్నా, పటౌడీ 4, మన్కడ్ 4, కిర్మాని ఒకటి, మదన్‌లాల్ 6, చంద్రశేఖర్ 6, బేడీ 11 (అవుటుకాలేదు) అదనపు పరుగులు 8. మొత్తం 83 పరుగులు.

వికెట్ల పతనం 1-40, 2-45, 3-45, 4-54, 5-54, 6-57, 7-66, 8-71, 9-83.

బౌలింగ్ వివరాలు :

విల్లిస్	13-4-18-3
టిల్డ్	5-1-11-0
వుడ్	14-7-28-4
లీవర్	6-5-0-18-2

మూడవ టెస్ట్ ముగిసేనాటికి రెండు జట్టులలో కలిపి బ్యాటింగ్ సరాసరిలో రొజర్ టోల్చార్డ్, బౌలింగ్ సరాసరిలో డాన్ లీవర్ అగ్ర స్థానంలో ఉన్నారు. టోల్చార్డ్ ఇంతవరకు మూడు ఇన్నింగ్స్‌లో ఆడాడు. ఆయన సరాసరి 85 పరుగులు. లీవర్ 216 పరుగులుఇచ్చి 19 వికెట్లుపడగొట్టాడు. సరాసరిన 11 పాయింట్ 37 పరుగులకు ఒకవికెట్ తీసుకొన్నారు.

భారతజట్టులో 61 పాయింట్ 67 పరుగుల బ్యాటింగ్ సరాసరిలో గవాస



నెహ్రూ జూ పార్కుకు తమిళనాడు నుండి మాకో, మారి, అనే మూడు ఏనుగు గున్నలను తీసుకువచ్చారు. అవి ఇక్కడి ఏనుగులతో కలిసిపోయి పార్కులోని సహజపరిసరాలలో స్వేచ్ఛగా విహరిస్తున్న దృశ్యం.

'స్థానిక అభ్యర్థి' నిర్వచనం సవరిస్తూ ఉత్తర్వు

హైదరాబాద్, జనవరి 19

అర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ 1974వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (ప్రవేశాల క్రమబద్ధత) ఉత్తర్వులలోని స్థానిక అభ్యర్థి నిర్వచనం కొన్ని సందిగ్ధ పరిస్థితులకు దారి తీస్తున్నదనీ, పైసవరణవల్ల రాష్ట్రంలో పూర్తికాలం విద్యాభ్యాసం చేసిన నివాసం వున్న యీ రాష్ట్రానికి చెందిన అభ్యర్థులు రాష్ట్రంలోని అన్ని స్థానిక ప్రాంతాలలో స్థానికేతర అభ్యర్థులుగానే పరిగణింపబడుతున్నారనీ అందువల్ల యీ నిర్వచనాన్ని సవరిస్తూ సవరణ ఉత్తర్వులను జారీచేశామని చెప్పాడు.

1974లో జారీచేసిన పాత ఉత్తర్వులను లక్ష్య మంత్రి వ్రస్తావిస్తూ ఏడైనకోర్సులో ప్రవేశంకోరే అభ్యర్థి స్థానిక ప్రాంతానికి సంబంధించి,దిగువపేర్కొన్న స్థానికఅభ్యర్థిగా పరిగణింపబడారని అన్నాడు.(అ)ఏ అభ్యర్థియైన అతను పరీక్షవ్రాసే విద్యాసంవత్సరంతో పాటు వరసగా నాలుగు సంవత్సరాలకు తక్కువగాకుండా ఒక ప్రాంతంలోని విద్యాసంస్థలోగానీ సంస్థలలోగానీ చదివి ఉంటే లేదా (ఆ) యే అభ్యర్థియైన పరీక్షవ్రాసిన విద్యాసంవత్సరంతో కలుపుకుని మొత్తం వరసగా నాలుగు సంవత్సరాలు గానీ, అందులో కొంతభాగంగానీ ఏ విద్యాసంస్థలో చదవకుండాఉండి పరీక్షప్రారంభం తేదీకి ముందుగా నాలుగు సంవత్సరాలకు తక్కువగాకుండా స్థానిక ప్రాంతంలో నివసించి ఉంటే స్థానిక అభ్యర్థిగా పరిగణింపబడతాడు.

పాతనిర్వచనం ప్రకారం రాష్ట్రంలోని అన్ని స్థానిక ప్రాంతాలలో స్థానికేతర అభ్యర్థులుగా పరిగణింపబడిన వ్యక్తులు సవరించిన ఉత్తర్వుల ప్రకారం వారి హక్కులను పరిశీలించడానికి అవకాశం ఏర్పరచింది.

ఇప్పుడు సవరించబడిన అంశాలను మంత్రి వివరిస్తూ పరీక్ష వ్రాసే విద్యాసంవత్సరంతోసహా వరసగా 7 విద్యాసంవత్సరాలకు తక్కువగాని కాలంలో రాష్ట్రంలోని విద్యాసంస్థలలో విద్యాభ్యాసంచేసిన అభ్యర్థి పైన పేర్కొన్న ఏడు సంవత్సరాలలో ఎక్కువ కాలంపాటు విద్యాభ్యాసం చేసిన స్థానిక ప్రాంతంలో స్థానిక అభ్యర్థిగా పరిగణింపబడతాడు. రెండుగానీ అంతకు ఎక్కువగానీ ప్రాంతాలలో తదివిన కాలం సమానంగా ఉండే పక్షంలో యీపహన కాలంలోని రెండవ భాగానికి చెందిన ప్రాంతాన్ని స్థానిక ప్రాంతంగా పరిగణిస్తారు.

పరీక్షవ్రాసే విద్యాసంవత్సరంతో సహా వరసగా ఏడు సంవత్సరాలుగానీ అందులో ఒక భాగంగానీ ఏస్థానిక ప్రాంతంలోనైనా యే విద్యాసంస్థలో కూడా చదవకుండా ఆ మొత్తం కాలంలో రాష్ట్రంలోనే నివసించిన అభ్యర్థి, యీ ఏడు సంవత్సరాలలో ఎక్కువ కాలంపాటు నివసించిన ప్రాంతానికిచెందిన స్థానిక అభ్యర్థిగా పరిగణింప బడతాడని మంత్రి అన్నారు.

విద్యాభ్యాసంలో అంతరాయం కలిగి లేదా పూర్తికాలంపాటు విద్యాభ్యాసంచేయకుండా ఉన్న అభ్యర్థులకు యీ నివాస సంబంధన వర్తిస్తుంది.

నివాసకాలం రెండులేక ఎక్కువ స్థానిక ప్రాంతాలలో సమానంగాఉండే పక్షంలో అటువంటి అభ్యర్థి యీ సమాన కాలంలో తుదిసారి నివసించిన ప్రాంతాన్ని స్థానిక ప్రాంతంగా పరిగణిస్తారు.

నాగార్జున, కాకతీయ విశ్వవిద్యాలయాలను నెలకొల్పిన ఫలితంగా రాష్ట్రపతి ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల (ప్రవేశాల క్రమబద్ధత) రెండవ సవరణ ఉత్తర్వును జారీచేశారనీ, ఇందువల్ల ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన స్థానిక ప్రాంతం నాగార్జున విశ్వవిద్యాలయానికి సంబంధించిన స్థానిక ప్రాంతంగాకూడా ఉంటుందనీ, ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన స్థానిక ప్రాంతం కాకతీయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన స్థానిక ప్రాంతంగా కూడా ఉంటుందనీ యీ సవరణ వివరిస్తున్నదని శ్రీ రంగారెడ్డి అన్నాడు.

హిందీ పరీక్షల విజయ పత్ర వితరణ సభ

హైదరాబాద్, జనవరి 19

దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ పక్షాన 1976 ఆగస్టులో నిర్వహించిన పరీక్షలలో హైదరాబాద్ కేంద్రం నుండి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి విజయపత్ర వితరణోత్సవం ఈ నెల 7న ఇక్కడ జరిగింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షుడు డాక్టర్ బి. రాదురాజు సభకు అధ్యక్షత వహించారు.

హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ బపకుల నరసింహమూర్తి సభికుస్వాగతం చెప్పారు.

మంత్రి చనుమోలు వెంకటరావు హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ వెమూరి రాధాకృష్ణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ గోదా తిరుపతయ్య సభకు వందన సమర్పణ చేశారు.

బి. ఏ. బి. కామ్ నవంబరు '77

నవంబరు 77లో ఉస్మానియా బి.ఏ లేదా బి. కామ్ డిగ్రీ పార్ట్ II పరీక్షకు ప్రయివేటుగా హాజరు కావాలని అభిలషించే అభ్యర్థులు నవంబరు 76 లేదా అంతకు ముందు పార్ట్ I పరీక్షలో ఉత్తీర్ణులై వుండాలి. రెగ్యులర్ కోచింగ్ తరగతులు (కోఆర్డినేషన్ మరియు ప్రత్యేకంగా స్త్రీలకు కూడా) 7-2-77వ తేదీనుండి ప్రారంభమగును. పూర్తి కోర్సు నవంబరు 77లో పూర్తి చేయబడును. సరసమైన ఫీజు పోస్టులు ట్యూషన్ కలవు. అసిలియేషన్ కూడా ఏర్పాటు చేయబడును.

రజతోత్సవ సంవత్సరాన్ని జరుపుకొంటున్న ఈ సంస్థలో విశ్వాసంతో చేరండి. విజయాన్ని చేపట్టండి.

పీపుల్స్ ట్యుటోరియల్ కాలేజి

గుడిపాంత్రీరోడ్, హైదరాబాదు

ఫోను నెం. 34936.

ఎన్నికల ఏర్పాట్లపై ప్రధానికి,బారువాకు అధికారం

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

లోకసభను రద్దుచేయడానికి తైకొన్న నిర్ణయంపట్ల కాంగ్రెస్ కార్యవర్గం హర్షాన్ని వ్యక్తం చేసింది.

గతరాత్రి ఇక్కడ కాంగ్రెస్ కార్యవర్గ జరిగిన అత్యవసర సమావేశానంతరం ఎ.ఐ.సి.సి. ప్రధానకార్యదర్శి శ్రీమతి పూరబొముఖర్జీ హర్షాతిరేకతో పై విషయాన్ని వెల్లడించారు.

లోకసభను రద్దుచేయడానికి నిర్ణయం తీసుకున్న దరిమిలా అనంతర చర్యలను తైకొనడానికి కాంగ్రెస్ అధ్యక్షునికి, ప్రధానికి కాంగ్రెస్ కార్యవర్గం అధికారమిచ్చింది.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి.కె. బారువా ప్రధాని శ్రీమతి గాంధీ, ప్రస్తుతం నగరంలోఉన్న కాంగ్రెస్ కార్యవర్గసభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వీరిలో శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, కమలాపతి త్రిపాఠి, బన్సీలాల్, వి.సి. శేఖర్, చంద్రజిత్‌యాదవ్, స్వరణ్‌సింగ్, ఎస్.ఎస్. రాయ్, జైల్‌సింగ్, ఎస్.డి. తివారీ ఉన్నారు.

త్రిభాషా సూత్రం సత్వరం అమలుకు కార్యక్రమం

హైదరాబాద్, జనవరి 19 (సమాచార్)

ప్రధాని అధ్యక్షతన గల హిందీ కేంద్ర కమిటీ సభ్యులు గత వారం సమావేశమై త్రిభాషా సూత్రాన్ని త్వరగా అమలు జరపడానికి ఒకకార్యక్రమాన్ని రూపొందించారు కమిటీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు శ్రీ సుధాకర్ పాండే నిన్న ఇక్కడ పలేకరులగోష్ఠిలో ఈ సంగతి తెలియ చేశారు.

అధికార భాషగా హిందీ అమలు తీరు తెన్నులను పరిశీలించేందుకై రాష్ట్రంలో పర్యటిస్తున్న అధికార భాషా సంఘపు పార్లమెంటరీ ఉప సంఘానికి శ్రీ పాండే సదు వేశకర్త సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆయన వివరించారు.

అరవ తరగతి వరకూ హిందీ మాతృభాష కాని ప్రాంతాలలో హిందీనీ, ప్రాంతీయ భాషను, హిందీ మాతృభాషగా గల ప్రాంతాలలో ప్రాంతీయ భాషను, ఏదోఒక భారతీయ భాష (ముఖ్యంగా దక్షిణ భారత భాష) నూ బోధిస్తారు. అరవ తరగతి తరువాత ఇంగ్లీషును కూడా బోధిస్తారు.

త్వరలోనే ఈ త్రిభాషాసూత్రం అమలు చేస్తారని శ్రీ పాండే చెప్పారు. ప్రతి ఒక్కరికీ సులభంగా అర్థమయ్యే విధంగా హిందీని అభివృద్ధి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

సులభంగా ఉండే అన్య భాషాపదాలను హిందీ భాషలోకి అన్వయించుకో వచ్చునని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లోని విద్యుత్పరికరాల సంస్థ హిందీలో ఒక కంప్యూటర్‌ను తయారుచేసిందనీ. హిందీ టైప్‌రైటర్ల ఉత్పత్తి ఇప్పుడు అసలు సమస్య కానేకాదనీ ఆయన తెలియజేశారు.

నేత్రాల ఆరోగ్య రక్షణకై జాతీయ సలహా కమిటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

కంటిగ్లాస్సులు అందక అంధత్వ నివారణకై జాతీయ పథకాన్ని తయారు చేయడంలోను అమలుపరచడంలోను కేంద్రప్రభుత్వానికి సలహా ఇచ్చే నిమిత్తం జాతీయ కమిటీని కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ మంత్రిత్వశాఖ సహాయమంత్రి శ్రీ చౌదరి రామ్ సేవక్ అధ్యక్షతన రాష్ట్రపతి నియమించారు. ఈ కమిటీలో మొత్తం 18 మంది సభ్యులుంటారు.

కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ శాఖల అదనపు కార్యదర్శి శ్రీ కె. ఎస్. బాలి ఉపాధ్యక్షులుగా ఉండే ఈ కమిటి సమావేశం ఈ నెల 14వ తేదీన ఢిల్లీలో జరిగింది. ఈ కమిటి కళ్ళ ఆరోగ్య రక్షణకు సంబంధించిన దీర్ఘకాలిక పథకాన్ని వార్షిక పథకాలను కార్యక్రమాలనుతయారు చేయడంలోను వాని అమలును సమీక్షించడంలోను ప్రభుత్వానికి తోడ్పడుతుందని ఈ కమిటి సభ్యులు సరోజినిదేవి నేత్ర వ్యాధుల చికిత్సా సంస్థ డైరెక్టర్ డాక్టర్ పి. శివారెడ్డి నేడు తెలియచేశారు.

సారాకంట్రాక్టరు తీసుకోనిసరకు పై ఎక్సైజ్ సుంకం చెల్లదని తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

సారా కంట్రాక్టర్లు తమ కంట్రాక్టు ప్రకారం తీసుకోని సరుకులపై ఎక్సైజ్ సుంకాన్ని రద్దుచేయాలని హైకోర్టు నిన్న తీర్పునిచ్చింది.

కంట్రాక్టర్లు తీసుకోని సరకుపై కూడా ఎక్సైజు సుంకాన్ని వసూలుచేయడానికి ప్రభుత్వానికి అధికారాన్ని కలుగజేస్తున్న రాష్ట్ర ఎక్సైజ్ చట్టంలోని 15వ నిబంధన చెల్లదని ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన హైకోర్టు బెంచి తన తీర్పులో పేర్కొన్నది.

ప్రధానన్యాయమూర్తి శ్రీ బి.జె.దివాన్, న్యాయమూర్తులు అల్లాడికుప్పుస్వామి,మాధవ రెడ్డిరామచంద్రరావు,జీవన్‌రెడ్డి ఈ బెంచిలో సభ్యులుగా ఉన్నారు.

కంట్రాక్టు ప్రకారం ప్రభుత్వ సారాబట్టీల నుండి సరుకును తీసుకోని కంట్రాక్టర్లపై నుండికూడా ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్న ప్రభుత్వ అధికారాన్ని సవాల్ చేస్తూ కొందరు సారా కంట్రాక్టర్లు పెట్టుకున్న రిట్ దరఖాస్తులపై హైకోర్టు పైవిధముగా తీర్పు నిచ్చింది.

ఎక్సైజ్ చట్టంలోని 15వ నిబంధన ప్రకారం ప్రతినెలా ప్రభుత్వ బట్టీలనుండి నిర్ణీతమొత్తంలో సారాను కంట్రాక్టరు తీసుకోవలసి ఉంటుంది. ఈ మొత్తం కంటే తక్కువ తీసుకున్నప్పటికీ కూడా పూర్తి రరుసు కంట్రాక్టర్లనుండి వసూలుచేయడం జరుగుతున్నది.

కంట్రాక్టరుముందుగాచెల్లించినఅడ్వాన్సు నుండి ఈ మొత్తాన్ని మినహాయిస్తున్నారు. అంతేకాకుండా తీసుకొని సరకుపై కూడా ఎక్సైజ్ సుంకాన్ని విధిస్తున్నారు. ఇది న్యాయబద్ధం కాదని కంట్రాక్టర్లు తమ పిటీషన్లలో వాదించారు.

కంట్రాక్టర్ల వాదన న్యాయసమ్మతమైనదేనని, తీసుకోని సరకుపై ఎక్సైజ్ సుంకాన్ని చెల్లించమనడం చట్టవిరుద్ధమని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.

ఎక్కువ బంకర్లు సరఫరా చేయాలని లిడ్‌క్యాప్ యోచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

చర్మకారుల పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (లిడ్‌క్యాప్) జంటనగరాలలోగల చర్మకారులలో సగం మందికి బంకర్లను అందజేసిందని సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ కె. ఎల్. నరసింహారావు నిన్నచెప్పారు ఇంకా ఎక్కువ బంకర్లను అందజేయాలని సంస్థ యోచిస్తున్నదని ఆయన వివరించారు.

ఈ బంకర్లవలనచర్మకారుల ఆదాయం రెట్టింపయిందని శ్రీ నరసింహారావు చెప్పారు.

వడ్లమూడి డెయిరీ వచ్చేనెల ప్రారంభం

తెనాలి, జనవరి 19 (సమాచార్)

గుంటూరు జిల్లాలో నిర్మాణమవుతున్న వడ్లమూడి పాల సేకరణ కేంద్రం అధ్యక్షునిగా విధానసభ సభ్యుడు శ్రీ యడ్లపాటి వెంకటరావును ప్రభుత్వం నియమించింది.

నాలుగుకోట్ల రూపాయల వ్యయంతో సహకారరంగంలో నిర్మాణమవుతున్న ఈ కేంద్రం వచ్చేనెల ప్రారంభం కాగలదని భావిస్తున్నారు.

గుంటూరు ఆసుపత్రిలో న్యూరాలజీ విభాగం

గుంటూరు, జనవరి 19 (సమాచార్)

గుంటూర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నాడీ మండల వ్యాధుల చికిత్స (న్యూరాలజీ) విభాగానికి రాష్ట్ర, వైద్య ఆరోగ్య సర్వీసుల కార్యదర్శి శ్రీ బి. సి. గంగోపాధ్యాయ నేడు ప్రారంభోత్సవం చేసారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఎస్. మాథుర్ కూడా హాజరయ్యాడు.

రిక్షా దొంగిలించిన ఆరోపణపై ఒకని అరెస్టు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్, జనవరి 19

హనుమాన్ రిక్షా కార్మికుల సహకార సంఘానికి చెందిన ఒక రిక్షాను దొంగిలించిన ఆరోపణపై అబ్దుల్‌బస్సీ అనేవ్యక్తిని గోపాలపురం పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. ఎ. ఖాన్ అరెస్టు చేసారు. ఈ వ్యక్తి రిక్షాను దొంగిలించి జుమేరాత్ బజారులో రెండువందల రూపాయలకు అమ్మివేసాడని పోలీసులు చెప్పారు.

సంఘటితంగా సభ్యులసంక్షేమానికి కృషిచేస్తున్న సికిందరాబాద్ పోర్టర్లు

హైదరాబాద్, జనవరి 19 (సమాచార్)

దక్షిణమధ్యరైల్వే ప్రధాన కార్యాలయ స్థానమైన సికిందరాబాదు రైల్వేస్టేషన్‌లో పోర్టర్లుగా పనిచేస్తు ప్రయాణీకుల లగేజిని మోసి పొట్టపోసుకుంటున్న 280 మంది సంఘటితంగా పనిచేస్తు ఇబ్బందులలోఉన్న తమ పోర్టర్ల కుటుంబాలకు కూడాసహాయం అందజేయగల్గుతూ ఉండడం ఎంతో ప్రశంసనీయమైన విషయం.

సికిందరాబాదు రైల్వేస్టేషన్‌లోని 280 మంది పోర్టర్లు ఒక్కొక్క యూనిట్‌కు 70 మందిచొప్పున నాలుగు యూనిట్లుగా ఏర్పడి తమ దినసత్వంలో కొంత భాగాన్ని తమ యూనిట్ నాయకునికి అందజేస్తు తమ యూనిట్ కుటుంబాల సంక్షేమానికైతోడ్పడుతున్నారు.

ఒక యూనిట్ నాయకుడు శ్రీ ఎల్లయ్య ఇటీవలసమాచార్ ప్రతినిధితో ఇంటర్వ్యూలో ఈవివరాలు వివరిస్తూ తమకుటుంబాలలోని ఏ సభ్యునికైనా తల్లిదండ్రుల వియోగంలేక భార్యవియోగం సంభవించిన పక్షంలో అంత్యక్రియలకై వెంటనే ఆ సభ్యునికి 250 రూపాయలు సహాయంగా ఇస్తున్నట్లు చెప్పారు. పిల్లలెవరయిన చనిపోయిన పక్షంలో అంత్యక్రియలకై 150 రూపాయలు ఇస్తున్నట్లు కూడా ఆయన చెప్పారు.

తమ యూనిట్ సభ్యుడెవరయిన మరణించినపక్షంలో ఆ కుటుంబానికి 800రూపాయలనుండి 1000 రూపాయలవరకు సహాయంగా అందజేస్తున్నట్లు కూడా శ్రీఎల్లయ్య చెప్పాడు.

తమ యూనిట్ సభ్యుల గృహాలలోవివాహాది శుభకార్యములకు. పిల్లల విద్యాభివృద్ధికి కూడా సహాయం అందజేయాలని యోచిస్తున్నామనీ అయితే అందుకు తాము తమ సభ్యుల నుండి ప్రతిరోజు పేరుకించే అతిచిన్న మొత్తాలు ఏమాత్రము చాలవనీ ఆయన అన్నాడు.

ప్రతి యూనిట్ నాయకుడు తమసభ్యుల కుటుంబాల వివరాలను తనవద్ద సిద్ధంగా ఉంచుకుంటాడనీ. అలాగే రోజువారీగా వసూలయే మొత్తాల వివరాలను కూడా చక్కగా వ్రాసుకుంటాడనీ. ఈ పేరకణ సహాయ కార్యక్రమాలు సమంజసమైన రీతిలో కొనసాగుతున్నాయనీ శ్రీ ఎల్లయ్య చెప్పారు.

తమ యూనిట్లలోని ప్రస్తుత సభ్యులకే కాక ఇదివరలో పోర్టర్లుగా పనిచేసి జీవించి మునలి వయస్సులో పని చేయలేని స్థితిలో ఉన్న వ్యక్తులకుకూడా తమ యూనిట్లు తగు సహాయం అందజేస్తున్నాయనీ తుదనగిరి నరసయ్య అనే వృద్ధునికి గత ఏడాదిగా ప్రతిరోజూ 5 రూపాయల చొప్పున సహాయం అందజేస్తున్నామని ఆయనచెప్పారు.

మైసూరులో స్కౌట్ల వార్షిక శిబిరం

సికిందరాబాద్, జనవరి 19

దక్షిణమధ్యరైల్వే సికిందరాబాద్ విభాగం పూర్వాలోని భారత స్కౌట్లు గైడ్లు రోవర్లు కేడెట్ల వార్షిక శిబిరం రేపటి నుండి రెండు రోజుల వరకు మైసూరు, బెంగుళూరు పట్టణాలలో జరుగుతుంది. ఈ పట్టణాలలోని ముఖ్యస్థలాలను ఈ కేడెట్లకు చూపిస్తారు. ఈ శిబిరంలో 47 స్కౌటు దళాలు 18 గైడుదళాలు, 12రోవర్ దళాలు పాల్గొంటాయి. పూర్వరైల్వే డాక్టరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, స్కౌట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ వి. జగపతి రామయ్య, ఈ కార్యక్రమానికి నాయకత్వం వహిస్తారు. శ్రీ వి.ఆర్.మంచే శ్రీ జోసఫ్, శ్రీపతి నిర్మాలాదాంగే, శ్రీమతి కృష్ణకుమారి శ్రీ మధుసూదన్‌కులకర్ణి ఈ స్కౌట్ గైడ్, రోవర్ దళాలను పర్యవేక్షిస్తారు.

చిన్నతరహా రైతులతో సమంగా చేనేత కార్మికుల పరిగణనకై వినతి

విజయవాడ, జనవరి 19 (సమాచార్)

సబ్సిడీలు, ఆర్థిక సహాయం మంజూరు విషయంలో మత్స్య కార్మికులవలెనే చేనేత కార్మికుల సంఘాలుకూడ చిన్నతరహా రైతుల అభివృద్ధిసంస్థలో సమంగా పరిగణించాలని విధానపరిషత్ సభ్యుడు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడకోటయ్య విజ్ఞప్తిచేశారు. ఈ పేరకు ఆయన ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. లక్షలాది వృత్తి పని వారికి జీవనాధారమైన చేనేత పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి నిపుణులతో మాదిన అభివృద్ధి కమిటీలను నియమించాలని చేనేత పరిశ్రమ కమిటీ సిఫారసు చేసిన సంగతిని ఆయన ప్రస్తావించారు. చిన్నతరహా రైతుల అభివృద్ధిసంస్థల మాదిరి ఈ కమిటీలను నియమించాలని సిఫారసు చేశారు.

చిన్నతరహా రైతులు సన్నకారురైతుల అభివృద్ధిసంస్థల కార్యకలాపాలు మత్స్య కార్మికులు, చేతిపనివారు, చేనేత కార్మికులకు కూడా విస్తరింపచేయాలనీ అందుకై ఆయాసంస్థలకు తగిన ఆర్థిక వనరులను కల్పించాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇంజన్ డ్రైవర్ బర్తరఫ్

వారణాసి, జనవరి 19

నిన్న మొగల్‌సరాయ్‌వద్ద ప్రమాదానికి గురైన సైయిన్ ఇంజన్ డ్రైవర్‌ను తొలగించేశారు.

నిన్న ఉదయం ప్రమాదం జరిగినప్పటి నుండి డ్రైవర్ పరారీ అయినారు.

సాటిలేని పొదుపు పథకము ఎవ్వరికైనా...

...ఎక్కడైనా

5 సంవత్సరములకు 7% వడ్డీ పొందండి.

సెంట్రల్ సెంట్రల్స్ మిని డిపాజిట్ స్కీమ్

బయటకు అడుగు పెట్టకుండగనే. మీ ఇంటిలో నుండియే మీ వీలు ననుసరించి పొదుపు చేయవచ్చును.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(భారత ప్రభుత్వపు యూనిటు సంస్థ)

ప్రజల వద్దకు ప్రవేశాల చేరువకు పోవు బ్యాంక్

CB1/242/76.A. TEL.

బర్కలీ కావాలనుకునేవారికి సాటిలేని అపూర్వ పోటీ

'దేవదాసు లోని మీ తారల పేరు చెప్పి' గొప్ప బహుమతులు గెల్చుకోండి

3 మొదటి బహుమతులు ఓ సువేగా మోపెడ్



5 రెండవ బహుమతులు హెచ్‌యంవి పాప్యులర్ స్టీరియో సెట్



10 మూడవ బహుమతులు హెచ్‌యంటి ఆటోమాటిక్ డే/డేట్ రిస్ట్ వాచ్

100 కాన్సొలేషన్ బహుమతులు ఆకర్షవంతమైన టైం పీస్

118 బహుమతులను గెల్చుకోవాలి పాల్గొనుటకు తమాషాగా వుంటుంది. గెల్చుకోడం చాలా సులభం. పేడే యీ పోటీలో పాల్గొనండి. ఎంట్రీఫీ లేదు.

పోటీ

"దేవదాసులోని మీ తారల పేరు చెప్పండి" అను యీ పోటీని ఆంధ్రా ఫిలిమ్ ఫాన్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యాన బర్కలీతో తయారు చేయువారు నిర్వహిస్తున్నారు.

మీరు చేయవల్సినదల్లా ఇది

'దేవదాసు' నవలలోని 5 ముఖ్య భూమికలలో నటించుటకు (ఒక్క దానికి ఒకరు) మీ తారలను ఎన్నిక చేయండి. ఈ దిగువనున్న ఎంట్రీ ఫారంలో నవలలోని 5 ముఖ్య భూమికలను యిచ్చాము. వాటికి ఎదురుగా మీ తార పేరును వ్రాయండి. ఈ వాక్యం పూర్తి చెయ్యాలి.

నాకు బర్కలీ అంటే ఇష్టం ఎందంటే.....

10 మాటల్లో వ్రాయండి. మీ పేరు ఎత్తమ కూపనులో వ్రాయండి. మీ ఎంట్రీ ఫారంతో 5 బర్కలీ బాటిల్ స్టాకెట్లను జతపర్చి యీ దిగువ తెల్పిన ఏ ఎడ్రసుకైనా పంపండి.

ప్రేమ చిత్రం

'దేవదాసు'లోని పాత్రధారులు	ఎంచుకున్న నా తార
1. దేవదాసు	.....
2. పార్వతి	.....
3. చంద్రముఖి	.....
4. భువన్ చౌదరి	.....
5. భగవాన్	.....

నాకు బర్కలీ అంటే యిష్టం ఎందంటే.....

.....

పేరు.....

.....

వయసు.....

ఎడ్రసు.....

.....

షరా: 18 సం॥లోపు వారు పంపిన ఎంట్రీలు అంగీకరింప బడవు.

బర్కలీ

కమ్మనియీ ధారాళమైన పొగ కారణాలుదీ మృదువైన పూటు కలదీ

BERKELEY

తప్పకపడండి పోటీ ముగింపు తేదీ ఫిబ్రవరి 28, 1977

BKHC-4/76 TEL R

పూర్తియౌవనం పొందండి

పూర్తి అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. నరముల బలహీనతకు వెంటనే 80సం॥ల నుండి ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ చౌదరి (రిజిస్టర్డు)ని సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. కలుసుకునే సమయము: ఉ॥ 9-00 గం॥ నుండి 1-00 వరకు, సా॥ 5-00 గం॥ నుండి 8-00 వరకు.

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్‌టాకీస్ ఎదుట. హైదరాబాదు

డిస్పెన్సరీ ఆదివారము రోజు పని చేయును



లిచెన్‌సా

వాడండి

TG

చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం

STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

● తిరుమల ఏజన్సీస్, హార్డ్‌వేర్, విజయవాడ-530001 ● కాడికొండ రాములు, శివాలయం వీధి, విజయవాడ-1

● కుమారవేలు బ్రదర్స్, పాత బాయ్‌గూడా, సికిందరాబాద్ ● బాంబే ట్రేడింగ్ కార్పొరేషన్, పెద్ద బజార్, వెల్లూరు-524001

ప్రకటన

నాక్లయింటు శ్రీ మిర్యాల రామయ్య, తండ్రి పేరు: కీ.శే. మిర్యాల లక్ష్మయ్య, నివాసం: రసీల్‌పురం గ్రామం, జాలూకా మేడిపల్లి జిల్లా: హైదరాబాదు, గారు సికింద్రాబాదు బోలక్‌పూర్‌లో ఎస్. నెం. 18 లో ప్లాట్లు 171 మరియు 172పై నిర్మించబడిన నెం. 6-4-881 ఇంటిని యజమాని శ్రీమతి గుండా లక్ష్మమ్మ, భర్త పేరు: గుండా మల్లయ్య, మరియు ఆమె భర్త కుమారులనుండి కొనుగోలు చేయుటకు ఎగ్రిమెంట్ కుదుర్చుకొని అడ్వాన్సుగా కొంత సైకం చెల్లించినారు మరియు పై ఇంటికి సంబంధించి అమ్మకపు దస్తావేజులను తయారు చేయుచున్నారు.

పై నెం. 6-4-881 ఇంటికి సంబంధించి ఏ వ్యక్తికైనా క్లయిములు లేదా హక్కులున్నచో అట్టి వారిని నాకుగాని లేదా నాక్లయింటుకు గాని ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి ఒక వారంలోగా తెలియజేయాలి. పై గడువు పూర్తయిన తదుపరి ఎట్టి క్లయిములు లేదా హక్కులు పరిశీలింపబడవు మరియు అట్టి అక్షేపణలు చెల్లవు.

ఆర్. వి. నారాయణరావు
అడ్వొకేట్
10/1 ఇందిరా భవన్,
పెయింట్ కాన్వోడ్
సికింద్రాబాదు.

ఈ సంవత్సరపు అద్భుతప్రదర్శన!

నేడే తప్పక రండి!

గేట్ ఓరియంటల్ సర్కస్

గోషామహాల్ స్టేడియం,
హైదరాబాదు ఫోను: 46022.

'జాతీ మేరీ సాతీ' శీర్షికలో చూపబడిన 'రాము' అనే పసుగు చేపే గణేష్ పూజ చూడండి!

ఇంకా గగుర్పాటు కల్గించే ఎన్నో వన్నెచేలాలు!

రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30.
స్పెషల్ మరియు మొదటి తరగతికి సర్కస్ అతరణలో ఉదయం 8 నుండి 1 గంట వరకు అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును.

కృపాల్‌సింగ్ ప్రభృతుల విడుదల

చండీగఢ్, జనవరి 19

సోషలిస్టుపార్టీ సభ్యులు శ్రీ కృపాల్ సింగ్, హరిజన్ సింగ్ జనసంఘ్ సభ్యుడు సత్పాల్ మహాజన్ ముగ్గురినీ పంజాబ్ ప్రభుత్వం నేడు విడుదలచేసింది.

జూపిటర్ రోలింగ్ షట్టర్లు
మరియు
రోలింగ్ గ్రిల్స్

విశ్వసనీయమైనవి మరియు సరసమైన ధరకు లభిస్తాయి!



తయారీదార్లు
జూపిటర్ రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్
1-7-378, బాకారం
హైదరాబాదు 500043 (ఆం.ప్ర)
ఆఫీసు: ఫోన్: 62316 ఫ్యాక్టరీ: 28039

పూర్తి యౌవనమును అనుభవించుడు

శ్రీ పురుష సుఖ వ్యాధులలో దీర్ఘకాలానుభవం గల అఖిల భారత ప్రఖ్యాతి గాంచిన

డా. రాజా
(Govt Regd. సంప్రతి)

చదువు. వీరు వరమల బలహీనత, సంభోగ శక్తి నశించుట మున్నగు వ్యాధులను ఔషధము వలనను అధునిక విద్యుత్ పరికరములతోను చికిత్స చేయుదురని పరియోక్కసారి తూర్పిగా చెప్పబడుచున్నది. వీరి చికిత్స వలన మీకు త్వరితగతిని ఆరోగ్యకరమగు, యౌవనము కలుగును. సమయము ఉదయము 8 నుండి సాయంత్రము 9 గంటల వరకు.

రాజా డిస్పెన్సరీ
ఫోన్: 52519
స్టేషన్‌రోడ్, కాచిగూడ, ప్రకాశ్‌టాకీస్‌వద్ద
హైదరాబాద్ - 500027
Khan & Sons

అవసరాల కనుగుణమైన ఇళ్ళనిర్మాణానికై సూచన

మద్రాసు, జనవరి 19 (సమాచార్)

సమాజంలో అర్థికంగా వెనుకబడిన వర్గాలవారి గృహావసరాలను తీర్చడానికి అనువుగా ఉండేవిధంగా ఒక పథకాన్ని రూపొందించుకోవలసిన అవసరమెంతో ఉన్నదని కేంద్ర వసతి, గృహనిర్మాణ మంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ నేడిక్కడ చెప్పారు.

అవసరాలనుబట్టి వేతనాలు ఉండాలని మనం మాట్లాడుతున్నట్టే అవసరాలకు అనుగుణమైన ఇళ్ళ నిర్మాణం గురించి యోచించవలసిన సమయం ఆసన్నమైనదని దేశాయ్‌చెప్పారు. ప్రతికుటుంబానికి సౌకర్యమైన సంతతక్కువ ఖర్చుతో స్థలాన్ని, గృహ నిర్మాణానికి కావలసిన ఇతర పరికరాలను సమకూర్చి, బలహీనవర్గాల ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి లక్ష్యాన్ని నిర్ణయించాలని శ్రీ హితేంద్రదేశాయ్ అన్నారు.

ఇళ్ళ నిర్మాణంలో సహేతుకమైన వ్యూహాన్ని రూపొందించడానికి, నిర్ణీత కాల వ్యవధిలో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి అత్యంతావశ్యకమైనవరిశోధన జరగాలని శ్రీ దేశాయ్ విజ్ఞప్తిచేశారు.

'స్వల్పవ్యయంతో ఇళ్ళ నిర్మాణం' అన్న అంశంపై ఏర్పాటయిన అంతర్జాతీయ సదస్సుకు శ్రీ దేశాయ్ నేడిక్కడ ప్రారంభోత్సవంచేస్తూ పై విధంగా చెప్పారు.

గృహనిర్మాణం విషయంలో స్థానిక అవసరాలకు అనుగుణంగాలేని సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం అనుసరించినందువల్ల ఏమి ప్రయోజనం ఉండదని ఆయన హెచ్చరించారు.

పొరుగన, స్థానికంగా అత్యవసరమైన సామగ్రినే ఇళ్ళ నిర్మాణానికి వాడుకోవాలని శ్రీ దేశాయ్ నొక్కిచెప్పారు. తవనాల నిర్మాణంలో వాడే పరికరాలను, ఉత్పత్తి జేసే పరిశ్రమవిరస్కరణలో లోపాలుండడం వల్ల శ్రీ దేశాయ్ వేదాన్ని వ్యక్తంచేశారు.

గృహాలు, తవనాల నిర్మాణ ప్రణాళిక జాతీయ ఆర్థిక వ్యవస్థపై బాగా ఆధారపడుతుందని, విస్తృతంగా గృహనిర్మాణ కార్యక్రమాల వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమేకాక అనేకమందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని ఆయన చెప్పారు.

యూనివర్సిటీ విద్యావిభాగం అధిపతిగా ఈశ్వరరెడ్డి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 19

ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఏడాది పాటు ఉస్మానియా విశ్వ విద్యాలయానికి డిప్యుటేషన్‌పై వచ్చిన ప్రొఫెసర్ వి. ఈశ్వరరెడ్డిని ఉస్మానియా విశ్వ విద్యాలయం విద్యాశాఖ ప్రొఫెసర్‌గాను, అధిపతిగా నియమించారు.

పంచార టెలిఫోన్ ఎక్స్ఛేంజి

న్యూఢిల్లీ, జనవరి 19 (సమాచార్)

దేశంలో ప్రప్రథమంగా సంచార టెలిఫోన్ ఎక్స్ఛేంజిని బెంగుళూరులో విఠల్ భారత టెలిఫోన్స్ పరిశ్రమ మరుపరిచింది.

ఈ సంచార టెలిఫోన్ ఎక్స్ఛేంజిలో వెయ్యి టెలిఫోన్ లైన్లు ఉంటాయి. ఈ ఎక్స్ఛేంజికి 20 అడుగుల తూపాయలు ఖర్చవుతుంది. మామూలు టెలిఫోన్ ఎక్స్ఛేంజిని ఏర్పాటు చేసేవరకూ అత్యవసర ప్రాతిపదికపై ఏ ప్రాంతంలోనైనా ఈ ఎక్స్ఛేంజిని నెలకొల్పవచ్చు. మామూలు ఎక్స్ఛేంజిలలో మాదిరిగానే బాటరీలో కూడా అన్ని సౌకర్యాలు ఉంటాయి.

సంచార ఎక్స్ఛేంజి పరికరాలను ఒక ప్రత్యేక జాతానంపై అమరుస్తారు. లోకల్ కేబుల్స్‌ను ఈ ఎక్స్ఛేంజికి కలుపుతారు. రెండు మూడు వారాలలోనే ఈ ఎక్స్ఛేంజిని తయారు చేయవచ్చు. మామూలు ఎక్స్ఛేంజిలను నెలకొల్పడానికి సుమారు 3 సంవత్సరాలు పడుతుంది. ఈ లోగా అవసరాలు తీరడానికి ఈ సంచార ఎక్స్ఛేంజిలు ఉపకరిస్తాయి.

ప్రధాని నిర్ణయంపట్ల హర్షం

(1వ పేజీ తరువాయి)

అంజయ్య తన నియోజక వర్గ రాజకీయ శిక్షణ శిబిరంలో ప్రసంగిస్తూ అన్నారు. వోటర్లతో సన్నిహిత సంబంధ మేర్పరచుకోవలసిందిగా ఆయన కార్యకర్తలను కోరారు.

ప్రధాని చైతన్య వంతమైన నాయకత్వంలో సర్వతోముఖాభివృద్ధి దేశం ముందుకు సాగిపోతున్నదని అతివాదం వైపుగాని మితవాదం వైపుగాని మొగ్గే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

ఎన్.జి. రంగా

తిరిగి ప్రధానిగా నన్ను ఎన్నుకోవడానికి తర్కణ గైకొంటున్నందుకు శ్రీ ఎన్.జి. రంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని అభినందించారు. శ్రీమతి గాంధీ నాయకత్వానికి దేశప్రజలు తమ ఆమోదాన్ని పునరుద్ఘాటించగలరని ఆయన తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

భారత ప్రజాస్వామ్యం శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం వల్ల తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించడంవల్ల అమెరికా, చైనా దేశాలలో అధికారంలోకి వచ్చిన నూతన ప్రభుత్వాలతో మనదేశం సత్సంబంధాలేర్పరచుకోవడానికి దోహదం చేకూరగలదని ఆయన అన్నారు. సోవియట్ యూనియన్ వల్ల, పశ్చిమ రాజ్యాలు, తృతీయ కూటమి దేశాలవల్ల ప్రధాని అవలంబిస్తున్న విధానాలకు కూడా బలం చేకూరగలదని శ్రీ తంగా అన్నారు.

పాగ పుల్లారెడ్డి

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పార్టీ కార్యదర్శి శ్రీ పాగ పుల్లారెడ్డి కూడా ప్రధాని నిర్ణయం పట్ల తన హర్షం ప్రకటించారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం, ఆమె విధానాలపట్ల మాత్రమే దేశానికి శాంతి సౌఖ్యాలు చేకూరగలవని శ్రీ పుల్లారెడ్డి అన్నారు.

సి. వి. కె. రావు

పార్లమెంటును రద్దుచేసి మార్చిలో ఎన్నికలు జరుపాలన్న నిర్ణయం పార్లమెంటరీ ప్రజాస్వామిక సంప్రదాయాలకు అనుగుణంగా ఉన్నదని పేర్కొంటూ ఎన్నికలను స్వేచ్ఛగా న్యాయంగా జరుగగలవన్న విశ్వాసం కలిగించడానికి అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలని రాష్ట్ర అసెంబ్లీలో ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు అన్నారు.

పరకాల శేషావతారం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పరకాల శేషావతారం ఒక ప్రకటన చేస్తూ భారతదేశానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రచారాన్ని ప్రధాని ఒక్క దెబ్బతో సమ్మెశారని అన్నారు.

గుంటూరు: భారతీయ లోక్‌దళ్ రాష్ట్ర శాఖ కార్యదర్శి శ్రీ వై. శివాజీ మార్చిలో ఎన్నికలు జరుపనున్నట్లు ప్రధాని చేసిన ప్రకటనపట్ల సంతృప్తి ప్రకటించారు. స్వేచ్ఛాయుతంగా న్యాయంగా ఎన్నికలు జరుగడానికి తగు వాతావరణం కల్పించగలరని ఆయన తనవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

అనంతశయనంఅయ్యంగార్

లోక్‌సభ మాజీ స్పీకరు శ్రీ అనంతశయనంఅయ్యంగార్ ప్రధాని నిర్ణయాన్ని హర్షిస్తూ గొప్ప రాజనీతిజ్ఞతను ప్రదర్శించినందుకు ప్రశంసిస్తూ ఒక ప్రకటన చేశారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ జి. సురేందర్ రావు జి. ఎల్. సాయిబాబు కూడా ఉద్యోగుల నాయకుడు పి. వాసుదేవ్‌కూడా ప్రధాని ప్రకటనపట్ల హర్షం ప్రకటించారు.

జె. చొక్కారావు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రధాని నిర్ణయం ప్రజాస్వామిక సంప్రదాయాలకు అనుగుణమైన సమయోచిత చర్య అని వ్యాఖ్యానించారు. పదిహేను మాసాలకు ముందే ఎన్నికలు జరిపించడం ప్రధానికి ప్రజాస్వామ్యం పట్ల భారత ప్రజలలో గల అచంచలమైన విశ్వాసాన్ని ప్రస్ఫుటం చేస్తున్నదని ఆయన అన్నారు. దేశంలోనూ బయట అమెపై దుష్ప్రచారం సాగిస్తున్న వారికి చెంపపెట్టు అని ఆయన అన్నారు భారత ప్రజలు ప్రధానిపై విశ్వాసాన్ని పునరుద్ఘాటించాలని ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు తగు స్థానాన్ని చూపించగలరని శ్రీ చొక్కారావు అన్నారు.

ముత్యాలరావు

సామాన్యప్రజలకు శ్రేయోభివృద్ధిని సాధించగలపార్టీ కాంగ్రెస్ మాత్రమేనని భారత ప్రజలు ఎన్నికలలో తమ విశ్వాసాన్ని నిర్ద్వంద్వంగా పునరుద్ఘాటించగలరని సోమాలియాలో మాజీ రాయబారి శ్రీ కె. వి. ముత్యాలరావు ప్రధాని నిర్ణయాన్ని హర్షిస్తూ వెలువరచిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వి. ఎన్. టి. యు. సి

ఎన్నికలు ప్రజాస్వామికంగా, స్వేచ్ఛగా, క్రమశిక్షణతో ప్రజాస్వామిక నిబంధనల ననుసరించి జరుగాలన్న ప్రధాని ఉత్కంఠ లోకసభ్యుల్ల ఎన్నికల విషయంలో అమె తైకొన్న నిర్ణయంవల్ల వెల్లడవుతున్నదని ఐ.ఎన్.టి.యు.సి ఒక ప్రకటనలో పేర్కొన్నది. ప్రజలు ఈ తర్కను సంపూర్ణంగా సమర్థింతగలరని ఐ.ఎన్.టి.యు.సి తమ విశ్వాసాన్ని ప్రకటించింది.

సంజయ్‌గాంధీకి యువకుల ఆహ్వానం

హైదరాబాద్ నగరయువజన కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. బాలపోచయ్య, రాష్ట్రయువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ శంకరయ్యమస్వా, శ్రీ టి. డి. గోపీశంకర్ శ్రీమహిజాగం ప్రధానకార్యదర్శి, శ్రీ, కాపాల్ హ్యూకయినాథ్‌సింగ్ ఇంకా ఖుజ్జిప్రకాశ్, శ్రీ, దయానందరావు ప్రభృతులు ప్రధాని నిర్ణయంపట్ల తమ హర్షంతెలియజేస్తూ శ్రీ సంజయ్‌గాంధీ హైదరాబాద్‌నుండి లోకసభకు పోటీచేయవలసిందిగా కోరారు. యువజన కాంగ్రెస్‌కార్యకర్తలు సమైక్యంగా ఉండాలని వారు కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ వి. రంగారెడ్డి ఒక ప్రకటన చేస్తూ కొత్త లోకసభకు తుంతిత్వగతిని ఎన్నికలు జరుపవలసినదిగా ప్రధాని పై కొన్నుపట్టియం కాంగ్రెస్ పార్టీకి, పార్టీ నాయకత్వానికి పార్లమెంటరీ వ్యవస్థాస్థుంలోగల విశ్వాసాన్ని వ్యక్తీకరిస్తున్నదన్నారు. ప్రతిపక్షాలు సృష్టించిన అరాజక పరిస్థితినుండి దేశాన్ని కాపాడిన ప్రధానికి దేశమంతా ఋణపడి ఉండాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మేజర్ ఇరిగేషన్ డిపార్‌మెంట్
సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము
ఎం.పి.జి. గోదావరి సర్కిల్- II
జగిత్యాల్.

Endt. No. C/279/TS/8726 dt. 26-11-76 ద్వారా పంపబడిన 24-11-1976 తేదీగల నెం.14/జిపిసి-II/76-77 కొండలకు

సవరణ

పై కొండలు ప్రకటనకు సంబంధించి పంపబడిన కొండల్లు ఇందుమూలంగా రద్దు చేయడమైనది.

సూపరింటెండింగ్ ఇంజనీరు
ఎం.పి.జి. జి.వి. సర్కిల్- II
జగిత్యాల్.

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
(ఇంజనీరింగ్ శాఖ)

నెం. 220/సిఆర్‌ఎస్/77

సిటీ ఇంజనీరు కార్యాలయము
వార్డు డివిజన్ నెం. 1
ఎంసిహెచ్, చుడిబజార్,
హైదరాబాదు, ఆం.ప్ర

చిట్ టెండరు ప్రకటన నెం. 15/సిఇ/డిబి/76-77

తేదీ 11-1-1977

వరుస నెం.	పని పేరు	తరువాత సైకం డిపాజిట్	పని పూర్తి చేయుటకు గడువు	కొండరు చేయుటకు అర్హత
1.	వార్డు నెం. 11లో జయాటాకీను ఎదుట గోకుల్‌నగర్ మల్లేపల్లిలో (హరిజన ప్రాంతం) కమ్యూనిటీహాలు నిర్మాణం (తిరిగి పిలుపు)	1,118/-	4 నెలలు	IV తరగతి మరియు పైగా
2.	పద్మినగర్ కాలనీలో 16-11-10నుండి 16-11-18/13 మీదుగా 20/1/5/బి వరకు బి.టి. రోడ్డు వేయుట (తిరిగి పిలుపు.)	890/-	1 1/2 నెలలు	-తిలో-
3.	మొగల్‌పురా హాపీకాలనీ కా మాన్స్ వరకు ప్లాస్టిక్ కేప్ నుండి ఆస్ఫాల్ట్ కార్పెట్‌తో సి.సి. రోడ్డు వేయుట(తిరిగి పిలుపు.)	920/-	-తిలో-	-తిలో-
4.	వార్డు నెం. 16లో అజంపురా వద్ద పి. జి.పి. క్వార్టర్స్‌లో తల్లాయ్. పి. ఎం. రోడ్డు నిర్మాణం.	780/-	-తిలో-	-తిలో-
5.	వార్డు నెం. 22లో ఇంటి నెం. 22-1-49 నుండి పాత పోలీస్‌స్టేషన్ వరకు జాంబాగ్ పాత్కు ఎదురుగా ఆస్ఫాల్ట్ కార్పెట్‌తో పి.సి.రోడ్డు వెడల్పు చేయుట మరియు షుట్‌పాత్ ఎన్. హెచ్. కాపి స్టోరింగ్ చేయుట.	780/-	-తిలో-	-తిలో-
6.	వార్డు నెం. 22లో బాలకిష్టి కేక్ వద్ద ఉద్దేశింపబడిన పాత్కులు మెటుగు పరలు (తిరిగి పిలుపు.)	780/-	-తిలో-	-తిలో-
7.	లకిడీకాపూల్‌లోగల జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుండి చీఫ్ ఇంజనీరు (పి. హెచ్) ఆఫీస్‌వరకు బి. టి. పేవ్‌మెంట్ వేయుట.	780/-	-తిలో-	-తిలో-
8.	వార్డు నెం. 16లో అజంపురాలో సి.ఐ.బి. క్వార్టర్లకు ఆస్ఫాల్ట్‌రోడ్డునిర్మాణం.	680/-	ఒక నెల	-తిలో-
9.	వార్డు నెం. 16లో సి.ఐ.బి.క్వార్టర్లలో 16-1-75 నుండి అజంపురా పాత్కు వైపునకుఆస్ఫాల్ట్‌రోడ్డునిర్మాణం	.440/-	1 1/2 నెల	-తిలో-
10.	బజాజార్ ఫస్ట్‌లాన్సర్‌లో ఐస్ స్టాండ్ వద్ద మెటల్ మరియు బి. టి. రోడ్డు వేయుట.	1,025/-	-తిలో-	-తిలో-

1. ఎం.సి.హెచ్.లో రిజిస్టర్డైన కంట్రాక్టర్ల నుండి సీలువేయబడిన కొండర్లు సిటీ ఇంజనీరు, ఎం.సి.హెచ్.చే 11-2-1977వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు స్వీకరింపబడును, మరియు అవి అదేరోజున సాయంత్రం 4-00 గంటలకు తెరువబడును కొండరుదార్ల ప్రతినిధులు కావాలనుకుంటే హాజరగుటకు అనుమతి నీయబడినది.

2. కొండర్లు స్వీకరించే తేదీ అసాధారణంగా సెలవుదినమైనచో కొండర్లు మరుసటిరోజున ముందుగా నిర్ణయింపబడిన సమయంలో పైతెల్పిన పద్ధతిలో స్వీకరింపబడును,

3. అనర్హతగల కొండరుదారు సిటీ ఇంజనీరు, ఎం.సి.హెచ్,కు వ్రాతపూర్వకమగు దరఖాస్తును పంపి సెల్ ఒకటికి సేల్స్‌టాక్స్‌లో నహా రు 5-15/- లు చెల్లించిన పూర్తి కొండరు ప్రకటన, షెడ్యూళ్ళు స్పెషిఫికేషన్లు మరియు ప్లానులు సరఫరా చేయబడును, ఈ నిర్ణీత బిడ్డును మున్సిపల్ కార్పొరేషన్ క్రెడిటీలో స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ శాఖకు చెల్లించాలి. మరియు సదరు చలానను కొండరు డాక్యుమెంట్లతో పంపే దరఖాస్తులో జతపర్చాలి. మని యార్డర్లు, మరియు చెక్కులు అంగీకరింపబడవు. తరవాత పైకానికి గాను ఏ షెడ్యూలు డ్యాంకు డిమాండ్ డ్రాఫ్ట్ అయినా అంగీకరింపబడును. కొండరు షెడ్యూళ్ళు సరఫరాకై చెల్లించిన పైకం ఎట్టి పరిస్థితులలోను కాదను ఇవ్వబడదు. లేదా వేలాకానికి సరి చేయబడదు.

4. ఈ శాఖవారిచే సరఫరా చేయబడిన నిర్ణీతఫారంలో కొండర్లను అంద జేయాలి. మరియు నీడ్డికవర్లోనుండి 'కొండరు' మరియు పైనకి కొండరుతెరిచే తేదీని పైన పేర్కొంటూ అందజేయాలి.

5. పై కొండరు డాక్యుమెంట్లతో దరఖాస్తులు సిటీ ఇంజనీరు, ఎం.సి.హెచ్. కార్యాలయమునకు 3-2-1977 వ తేదీలోగా చేరునట్లు పంపాలి. మరియు ఆతేదీ తదుపరి వచ్చిన కొండర్లు స్వీకరింపబడవు. కొండరు డాక్యుమెంట్లు 7-2-77 నుండి 9-2-77 వరకు సిటీఇంజనీరు, ఎం.సి.హెచ్. కార్యాలయపు డ్రాయింగ్ బ్రాంచిలో అమ్మకానికి లభించును.

6. పైనకి పైనతెల్పిన తరవాతపై కాన్సి అనర్హతగల కొండర్లు కొండరు ప్రకటనలో తెల్పినవిధంగా డిపాజిట్ చేయాలి. మరియు సదరు చలానను కొండరుతో పాటు జతపర్చి పంపాలి. చెక్కులు లేక రొక్కం అంగీకరింపబడదు. తరవాత పైకం చెల్లింపునకు సంబంధించి చలాను లేదా డ్రాఫ్ట్ నెంబరును తప్పకుండా పేర్కొనాలి. పైనమాదారం లేకుండా వచ్చిన కొండర్లు స్వీకరింపబడవు.

7. క్లాజులు 5 మరియు 6లో పేర్కొనబడిన కొండర్లు పూర్తిగా తిరస్కరింపబడును.

8. పర్సనల్ సెక్యూరిటీ డిపాజిట్ మరియు అడిషనల్ సెక్యూరిటీ డిపాజిట్‌గా గెలుపొందిన కొండరుదార్ల రన్నింగ్ బిల్లులనుండి 7 1/2 % రికవరుచేయబడును.

9. మున్సిపల్‌కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదులో నూతన నిబంధనల ప్రకారం నుండుగా రిజిస్టరు కానట్టి కొండరుదార్లు కొండరు డాక్యుమెంట్లు కొనేముందు నిర్ణీతపై కొన్ని చెల్లించి అవసరమైన అనుమతులనన్నిటినీ పూర్తిచేసి తమంతట తాము రిజిస్టరుకావాలి.

10. ఎట్టి కారణం చూపకుండా ఏ కొండరు లేక అన్ని కొండర్లను తిరస్కరించుటకు హక్కు స్పెషల్ ఆఫీసర్, ఎం.సి.హెచ్‌కు గలదు.

11. ఇట్టి పనులను చేయుటలో కొండరుదార్లు తమ గత అనుభవాన్ని పేర్కొనాలి.

12. కొండరు దార్లు షెడ్యూళ్లలో తమ రేట్లను ప్రతి విడి జతముగు మొత్తాన్ని పేర్కొంటూ అంకెలలోనూ, అంకెలలోనూ వ్రాయాలి.

సం/- జి. లక్ష్మణరావు,
బి. ఇ. ఎం. ఇ. (సి.హెచ్)
సిటీ ఇంజనీరు, ఎంసిహెచ్.

రాష్ట్రంలో లోకసభ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

మార్చిలో పార్లమెంటు ఎన్నికలను జరుపడానికి రాష్ట్రప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నది. ఈ సందర్భంగా బ్యాలెట్ పత్రాలు, నామినేషన్ ఫారములు రిటర్నింగ్ ఆఫీసర్లు పాటించవలసినవిధుల నిబంధనలకు సంబంధించిన గైడ్ల ముద్రణను ప్రభుత్వం చేపట్టింది.

రాష్ట్ర ప్రధాన రిటర్నింగ్ అధికారి, సాధారణ పరిపాలనా శాఖ కొత్త కార్యదర్శి శ్రీ కె. వి. లాల్ నేడు పత్రికలవారికి ఈ సమాచారాన్ని తెలిపారు.

రాష్ట్రంలో మొత్తం 42 పార్లమెంటరీ నియోజకవర్గాలున్నాయి. వీనికి సంబంధించిన వోటర్ల జాబితాలు సిద్ధంగా ఉన్నాయని దీనిని 1975లో నవతరించిన ఇంకా వీనిలో లేని వోటర్ల పేర్లు చేర్చడానికి 21నుండి 25 దాకా భారతబంగ్లా చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 19

గంగానజలాల సంపత్తి సమస్యపైభారత, బంగ్లాదేశ్ ప్రతినిధులమధ్య ఈ నెల 21 నుండి న్యూఢిల్లీలో చర్చలు కొనసాగుతాయి.

రియల్ అడ్మిరల్ ఎం. హెచ్. ఖాన్ నాయకత్వంలో 73 మంది సభ్యుల ప్రతినిధి వర్గం ఈ నెల 24న న్యూఢిల్లీ వస్తున్నది.

చర్చలు 25వ తేదీ వరకు కొనసాగగలవని తెలుస్తున్నది.

మార్పులకు చేర్పులకు తగిన వ్యవధి ఇవ్వబడుతుందని శ్రీ లాల్ తెలిపారు. పార్లమెంటరీ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేయడానికి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇస్తున్నారు.

ఢిల్లీలో ఈనెల 24న జరిగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికార్ల సమావేశంలో పాల్గొనడానికి శ్రీ కె. వి. లాల్ 23వ తేదీన ఢిల్లీ వెళ్లుతున్నారు. ఈ సమావేశంలో లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన తేదీలను ఇతర వివరాలను ఖరారుచేస్తారు.

గురజాడ రచనలపై కామారెడ్డిలో చర్చ

కామారెడ్డి, జనవరి 19

కామారెడ్డిలో స్థానిక హితసాధక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీనాడు సాయం ప్రాథమికశాలలో సాహిత్య సమావేశం జరిగింది. సమావేశానికి పైన్సు కళాశాల లైబ్రేరియన్ శ్రీ బి.వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

గురజాడ రచనలపై శ్రీ బి. మోహన్ రావు వ్యాసం చదివారు. ప్రాథమికశాలల ఉపాధ్యాయులు శ్రీ ఎం. అనంతమోహన శర్మ గురజాడ అప్పారావు రచనల్లోని వస్తువులు, శైలిని, అత్యుదయ భావాల్ని, సంస్కృతిని శోధించారు. సాంఘికాలు రచనా తమ సుదీర్ఘోపన్యాసంలో విశేషాంశాలను వివరించారు. అధ్యక్షులు గురజాడ రచనాశక్తిని గూర్చి చెప్పారు.

సమావేశానంతరం శ్రీ కె. సి. రెడ్డి వెంకటరెడ్డి స్వాగత వాక్యాలు పలికారు. శ్రీ ఓ. శాస్త్రశర్మ ప్రార్థనగీతాలు. చివరలో శ్రీ ఎం. రామస్వామి శాస్త్రి వందనసమర్పణ చేశారు.

స్వతంత్ర యోధుడు కొత్తమల్లారెడ్డివృతి

జనగామ, జనవరి 19

జనగామ తాలూకా పీటకోడూరు గ్రామ వాస్తవ్యులైన శ్రీ కొత్తమల్లారెడ్డి తమ నెల 16వ తేదీ తెల్లవారుఝామున మూడు గంటల మధ్య గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. వీరు వైశాఖ వ్యతిరేక పోరాటంలో ప్రముఖపాత్ర సత్యాగ్రహోద్యమంతో సాయుధపోరాటంలో గణనీయమైన పాత్ర నిర్వహించారు. వీరు గొప్ప దేశభక్తులు. త్యాగశీలి. వీరికి భార్య కమలాదేవి కలరు. వీరి మరణవార్త విన్న వెంటనే తాలూకా స్వాతంత్ర్యయోధుల సంఘం నాయకులు శ్రీ జి. మోహన్‌రెడ్డి, శ్రీ నీలారావు పౌర్యయ్య, శ్రీ యం. రాంచంద్రారెడ్డి, శ్రీ కొత్త రాంరెడ్డి, శ్రీ నల్లా నరసయ్య, శ్రీ కె. లక్ష్మయ్య పీటకోడూరు వెళ్ళి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. సాయంకాలం 4 గంటలకు దహన సంస్కారం జరిగింది.

పర్సంపేట బ్లాక్‌కాంగ్రెస్ కమిటీ సమావేశం

పర్సంపేట, జనవరి 19

పర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ కమిటీ సమావేశం గత ఆదివారంనాడు ఇక్కడ జరిగినది. బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. రామతీర్థయ్య ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సంఘం కార్యదర్శి శ్రీ కర్లపు రామచంద్రరావు నివేదిక సమర్పించారు. శ్రీ పంటా ప్రభాకరరెడ్డి సభ్యులను పరిచయం చేశారు.

మౌని అమావాస్య సందర్భంగా సంగమంలో కోటిమంది స్నానాలు

కుంభనగర్, జనవరి 19 (సమాచార్)

మౌని అమావాస్య సందర్భంగా నేడు ఇక్కడ సంగమ స్నానాలకై వచ్చిన కోటి మంది పురుషులు, స్త్రీలు, పిల్లలు గంగా యమునలతో సంగమించే సరస్వతి నదీ ప్రవాహంగా కానవచ్చారు.

అనేక వందలమీటర్ల పొడవున గంగా యమునా నదీతీరాలపై నేటి తెల్లవారుజామున కానవచ్చిన ఈ ప్రజా సందోహం ఇదివరలో ఎన్నడూ ఈ దృశ్యం చూడని వారికి కళ్లు చెదరిపోయేటట్లు చేస్తుందని చెప్పక తప్పదు.

ఈ సంగమ స్థలంలోనిఇసుకదిబ్బలపై చేరిన ఈ జనం దూరం నుండి చూచే వారికి అంతటా విస్తరించి యున్న చీమల గుంపులలాగా, మనిరేగే తేనెటీగలలాగా, లక్షలాది బాతులు ఒక్కసారిగా నదిలో మునిగి తేలుతున్నట్లుగా కానవచ్చారు

సంగమ స్థానానికి రాత్రిఅంతా

రేపే గొప్ప పునః ప్రారంభం!

రాజ్యం పిక్చర్స్ నర్తనశాల

తా: రామారావు, రంగారావు, శోభన్‌బాబు, సావిత్రి

రాజేశ్వర్—సికిందరాబాద్

21వ తేదీ నుండి రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30

డ్రీమ్‌లాండ్

రేపే విడుదల!

రెగ్యులర్ ఆటలలో

రోజూ 3 ఆటలు: 3_00, 6_15, 9_30.

'సుడిగుండాలు' నటనకు 1975 సంవత్సరంలో రాష్ట్ర అవార్డును గెలుపొందిన చిత్రం!



రేపే బ్రహ్మాండమైన విడుదల!

పూనం పిక్చర్స్(ప్రై)లిమిటెడ్ సమర్పించు

"మై ఫ్రెండ్"

(ఈస్ట్‌మన్ కలరీ)

రాజీవ్, ప్రేమనారాయణ్, ఉత్పల్‌దత్, పూర్ణిమ, అనిల్‌సేన్, మోనా, జగదీప్.

దర్శకుడు: ఎం. రహమాన్

సంగీతం: నౌషాద్

విక్రాంతి

రోజూ మధ్యాహ్నం 12 గంటలకు ప్రత్యేక ఆట గలదు.

ఎస్టేట్ తాజ్‌మహల్

నయాపూల్ మల్లేపల్లి

రేపటి నుండి రోజూ 4 ఆటలు 12_30, 3_30, 6_30, 9_30

సావన్ పిలింస్ రిలీజ్

నేడు 63వ రోజు

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

నవతా ఆర్ట్స్

అమెరికా అమ్మాయి

మనమనకలర్

బి.ఎన్.కృష్ణంరాజు వడ్డుకుంటి సింగోటం శ్రీనివాసరావు

సుదర్శన్—70 ఎం.ఎం.

ఎయిర్‌కూల్డ్ హైదరాబాద్

ప్రభాత్ నిజామాబాదు

శ్రీనివాస రాపటంద్రాపురం

విజయవంతమైన 16వ సంయుక్తవారం

రోజూ 3 ఆటలు 2_30, 6_15, 9_30

వెంకటేశ ఎయిర్‌కండిషన్డు, హైదరాబాద్

అలంకార్ సికింద్రాబాద్

భారత్ మహబూబ్‌నగర్

అశోక్ గోదావరిఖని

నటరాజ్ నల్గొండ

మల్కాజిగిరిలో ఇ.ఎస్.ఐ అనుపత్రికి కార్మికమంత్రి శ్రీ అంజయ్య ఇటీవల ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

గత నెలాఖరువరకు 8 లక్షల ఎకరాల మిగులు భూమి

హైదరాబాదు, జనవరి 19 (సమాచార్)

భూ సంస్కరణల చట్టంక్రింద రాష్ట్రంలో దాఖలయిన 4 లక్షల 39వేల దిక్లరేషన్లలోను డిసెంబర్ నెలాఖరునాటికి 3 లక్షల 91వేల దిక్లరేషన్ల పరిశీలన పూర్తయింది. ఈ దిక్లరేషన్లకు సంబంధించి ఎనిమిది లక్షల 26 వేల ఎకరాలమేరకు మిగులు భూమి లభించింది.

రాష్ట్ర రెవెన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న ఈవిషయాన్నిచెప్పారు. మిగిలిన దిక్లరేషన్లు కూడా ట్రిబ్యునళ్లు పరిష్కరించిన తర్వాత పదిలక్షల ఎకరాల భూమి మిగలగలదని ఆశిస్తున్నట్టు ఆయన వివరించారు.

మిగులు భూమి లభించినవారికి ఆర్థిక సహాయం అందజేయడానికి ఉద్దేశించిరాష్ట్ర ప్రభుత్వం 62 కోట్ల రూపాయల వ్యయం కాగల ఒక పథకాన్ని రూపొందించిందని శ్రీ నరసారెడ్డి వెల్లడించారు. ఈపథకం ఇప్పుడు కేంద్రం పరిశీలనలో ఉన్నదని ఆయన చెప్పారు.

భూసంస్కరణల చట్టం క్రింద దాఖలయిన దిక్లరేషన్ల పరిశీలనకు 93 ట్రిబ్యునళ్ళు ఏర్పాటు చేసినట్టు రెవెన్యూమంత్రి చెప్పారు. ఈ దిక్లరేషన్ల తనిఖీకోసం 311 మంది డిప్యూటీ తహసీల్దార్‌స్థాయి క్షేత్ర సిబ్బందిని నియమించినట్టు ఆయన వివరించారు.

11 ట్రిబ్యునళ్ల పని పూర్తయినందున వాటిని ఎత్తివేయడానికి ఉత్తర్వు లిచ్చినట్టు ఆయన చెప్పారు. మిగులు భూములు పొందడానికి అర్హులయినవారి జాబితాలను రూపొందించాల్సిందిగా జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన వివరించారు.

మిగులుభూముల పంపిణీకోసం తాలూకా స్థాయిలో అక్కడి శాసన సభ్యులతోను పార్లమెంటు సభ్యులతోను కమిటీలు ఏర్పాటు చేసినట్టు శ్రీ నరసారెడ్డి చెప్పారు. ఇందుకు సంబంధించిన అప్పీళ్ళ పరిష్కారానికి ఎనిమిది పూర్తికాలపు పీఠాసీన ట్రిబ్యునళ్ళు ఏర్పాటుచేసినట్టు కూడా ఆయన తెలియజేసారు.

ఫరక్కాపై భారత వైఖరితోరువేనియా ఏకీభావం

బుఖారెస్ట్, జనవరి 19 (సమాచార్)

బంగ్లాదేశ్‌లో ముఖాముఖి చర్చలద్వారా ఫరక్కా సమస్యను పరిష్కరించుకోవడానికై భారత దేశం చేస్తున్న ప్రయత్నాలను రుమేనియా సర్వంగా అవగాహన చేసుకొని ఈ ప్రయత్నంపట్ల హర్షం ప్రకటించింది.

రుమేనియా విదేశాంగ మంత్రి స్టాన్ జి మాసో వెస్కో భారత విదేశాంగ మంత్రి శ్రీ వై.బి.చవాన్‌తో జరిపిన చర్చలలో ఈ విషయం తెలియజేశారు.

ఈ సమస్యను ముఖాముఖి చర్చల ద్వారానే పరిష్కరించుకోవడం సమంజసంగా ఉంటుందని బంగ్లాదేశ్‌కు తాము కూడా హితవు చెప్పామని రుమేనియా విదేశాంగ మంత్రి ఈ సందర్భంలో తెలియజేశారు.

ఒరిస్సాలో సంజయ్ గాంధీ పర్యటన

భువనేశ్వర్, జనవరి 19

ఈ నెల 29, 30 తేదీలలో శ్రీ సంజయ్ గాంధీ ఒరిస్సాలో పర్యటిస్తారని, ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతమివ్వడానికిఏర్పాట్లు జరిగాయని ఉత్తర ప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

పొలం పనులు

చేనుకు పోషకపదార్థాలు

తాబీ వరిని సాగుచేసేటప్పుడు పోషక పదార్థాల లోపాలవల్ల పైరు పెరుగుదల దెబ్బతినకుండా చూసుకోవాలి. కొన్ని ప్రాంతాలలో తాబీ వరినాట్లు ఇంకా చేయటం జరగలేదు. ఇటువంటిచోట్ల పోషక ధాతువులు లోపించిన భూముల్లో అవసరమైనంత మేరకు ఆయా ధాతువులను పొలాన్ని తయారుచేసేటప్పుడు వేసి, వీటిలోపాల వల్ల పైరు పెరుగుదలకు ఆటంకం కలుగకుండా జాగ్రత్తపడాలి. మన రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల లోని భూముల్లోను భాస్వరం లోపించివుంది. ముఖ్యంగా నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టుల క్రింద, క్రొత్తగా సాగులోకి తెచ్చిన భూముల్లో ఈ భాస్వరం లోపం కనబడుతున్నది. ఇటువంటి చోట్ల మొదటి రెండు, మూడు పంట కాలాల వరకు హెక్టారుకు రెండై నుండి పంద కేజీల చొప్పున భాస్వరాన్ని దమ్ములో వేయవలసి వుంటుంది. తరువాత పంట కాలాల నుండి హెక్టారుకు ఇరవైఐదు నుండి ముప్పై కేజీల చొప్పున భాస్వరాన్ని వేస్తే సరిపోతుంది. వీలైనంత వరకు భూసార పరీక్ష పరిశీలనను బట్టి ఈ ఎరువును వాడటం మంచిది. భాస్వరం లోపంగల భూములలో భాస్వర లోపాన్ని సరిదిద్దటానికి గాను మరొక పద్ధతిపైన అనుసరించవచ్చు. దీనినే సూపర్‌ఫాస్ఫేట్‌స్లర్రీ పద్ధతి అని అంటారు. ఈ పద్ధతి ప్రకారం ఒకభాగం సూపర్‌ఫాస్ఫేట్, ఒక భాగం నల్లరేగడి మట్టి, రెండు పాళ్ళ నీరుకలిపి నాటటానికి కనీసం రెండు గంటల ముందుగా బురదగా తయారుచేయాలి. ఇందుకు సూపర్ ఫాస్ఫేట్‌నే వాడాలి గాని అమ్మోనియం ఫాస్ఫేట్‌ను వాడకూడదు. నాటటానికి ముందు నారు వేళ్లను మాత్రమే ముంచి నాటాలి. ఆకులను ముంచకూడదు. ఈ బురద నుండి తీసిన తరువాత వేళ్లను కడుగ కూడదు. అంతేగాక వేళ్లకు ఎక్కువగా ఒత్తిడి తగులకుండా కూలీలు నాటుసు జాగ్రత్తగా నాటేటట్లు చూడాలి. ఈ పద్ధతిని అనుసరించటం వల్ల హెక్టారుకు ముప్పై కిలోల భాస్వరం సరిపోతుంది. భాస్వర లోపం వున్న భూముల్లో ఈ లోపాన్ని సవరించటానికిగాను భాస్వరాన్ని వేయవలసి వస్తే ఇంతకు మూడింతల భాస్వరాన్ని వేయవలసి వుంటుంది. అయితే ఈ స్లర్రీ పద్ధతి అనుసరించటం వల్ల అందులో మూడవ వంతు మోతాదు మాత్రమే సరిపోవటమే కాకుండా పలితం మటుకు సమానంగా వస్తుంది.

రహదారుల నిర్వహణకు సంస్థ ఏర్పాటుకై సూచన

బొంబాయి, జనవరి 19 (సమాచార్)

జాతీయ రహదారుల నిర్వహణ నిర్మాణ బాధ్యతలను నిర్వహించడానికై కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జాతీయ రహదారుల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం అవసరమని భారతీయ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య రవాణా సబ్‌కమిటీ నిన్న ఇక్కడ సూచించింది.

శ్రీ అరవింద్ కలాచంద్ అధ్యక్షతన ఈ ఉపసంఘం నిన్న ఇక్కడ సమావేశమై పై సూచన చేసింది.

జాతీయ రహదారుల ఆధునిక పద్ధతులలో మరింత సౌకర్యవంతంగా చేసి నిర్వహణలో వాహనాలకు ఇంధనం వాడకం కూడా చాలా వరకు తగ్గుందని ఈ ఉపసంఘం పేర్కొన్నది.

జాతీయస్థాయి పర్మిట్లుఉన్న వాహనాలకు పొరుగు రాష్ట్రాలలో పన్నువిధింపును రద్దుచేయాలనీ దేశమంతటా అక్కడక్కడ పన్నులనూ, చెక్‌పోస్టులనూ రద్దుచేయాలనీ కూడా ఈ ఉపసంఘం సూచించింది.

నేదునూరు చిన్నయ్య ఆధ్యాత్మిక శిబిరం

హైదరాబాద్, జనవరి 19

హైదరాబాద్‌జిల్లా నేదునూరు గ్రామంలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ఈ నెల 7 నుండి 9 వరకు 20వ చిన్నయ్య ఆధ్యాత్మిక శిబిరం శ్రీ అమ్మనబోలు రాజయ్యగుప్త అధ్యక్షతలో జరిగింది.గ్రామ పోలీసు పటేలు శ్రీ లింగారెడ్డి, సర్పంచ్ శ్రీ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీ జి. వి. రామారావు గ్రామస్తులంతా హైదరాబాద్ సికిందరాబాదు నుంచి వెళ్ళిన 250 మంది ప్రతినిధులకు స్వాగతం చెప్పారు. శ్రీపతి అమ్మనబోలు యశోదమ్మ శ్రీ ప్రతినిధుల సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీమతి టి. యస్.సదాలక్ష్మి క్షేత్రయోగంపై గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ యమ్. యస్. రామారావు సుందరకాండ గానం చేశారు. శిబిరపు డైరెక్టర్ శ్రీ కేసరి హనుమాను "సరస్వతీదేవి యొక్క తత్వజ్ఞానంపై సంగీతోపన్యాసం ఇచ్చారు. శ్రీ టి. వి. నారాయణ భక్తియోగంపై ఉపన్యసించారు. గ్రామ ఆహ్వాన సంఘ సభ్యులు శ్రీ లింగోజి. శ్రీ గోపాల్‌రావు. శ్రీ మల్లారెడ్డి ప్రతినిధులకు బోజనవసతులు నేర్పరచారు. శ్రీ వి. కె. ఆనందప్రభు బి. గాంధి, ప్రసాద్, రాజు, రమణారావు, లక్ష్మీకాంతం, విఠల్‌రావు, చెన్నకేశవులు, ఏకపాత్రాభినయాలు, నృత్య సంగీత కార్యక్రమాలలో పాల్గొన్నారు.

నగరంలో నేటి నుండి యువజన కాంగ్రెస్ శ్రమదానం

హైదరాబాద్, జనవరి 19

రాష్ట్రయువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేపటినుండి పదిహేను రోజులవరకుఆకాశ్ నగర్, అంబర్‌పేట ప్రాంతాలలో శ్రమదాన కార్యక్రమం జరుగుతుంది. రేపు ఉదయం పది గంటలనుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో కార్మికశాఖామంత్రి శ్రీ టి. అంజయ్య, మునిసిపల్ వ్యవహారాలశాఖామంత్రి శ్రీ చల్లాసుబ్బారాయుడు రాష్ట్రయువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు ప్రభృతులు పాల్గొంటారని రాష్ట్రయువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వి. హనుమంతరావు ఇక్కడ తెలియచేశారు.

మద్యనిషేధ ప్రచారానికై ప్రత్యేక స్టాల్

హైదరాబాద్, జనవరి 19

రాష్ట్ర మద్యనిషేధమండలివారు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలోని "గాంధీ దర్శన్"లో మద్యనిషేధానికి సంబంధించిన ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. మద్యపాన నిషేధంగురించి మహాత్మాగాంధీ. గౌతమబుద్ధుడు తదితరులు ప్రవచించిన సూక్తులను, చిత్రాలను ఏర్పాటు చేశారు. ప్రధాని ప్రకటించిన పన్నెండు సూత్రాల మద్యనిషేధ కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలనుకూడా ఉంచారు. రాష్ట్ర మద్యనిషేధ మండలి కార్యదర్శి శ్రీ ఎం. సూర్యారావు ఈ స్టాల్ ఇన్‌చార్జిగా ఉంటారు.

యూత్‌బ్రిగేడ్ రాష్ట్ర శాఖ కన్వీనర్‌గా రాఘవరెడ్డి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

యూత్ బ్రిగేడ్ రాష్ట్రశాఖ కన్వీనర్‌గా యువజన నాయకుడు శ్రీ ఎస్. రాఘవరెడ్డిని నియమించినట్టు అఖిల భారత యువజన కాంగ్రెస్ యూత్ బ్రిగేడ్ రాష్ట్ర శాఖ సలహాదారు డాక్టర్ ఆర్.ఎమ్. మనోహర్ ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

తమిళనాడు శాఖ కన్వీనర్‌గా శ్రీ ఆర్. సుభాష్‌రెడ్డిని, కార్యనిర్వాహకులుగా శ్రీ కామరాజ్, శ్రీ ఎ. వి. ఆర్. ఎస్. సుందరేశను నియమించినట్టు కూడా ఆయన తెలిపారు.

రాష్ట్ర యూత్ బ్రిగేడ్ శాఖలు యువజనకాంగ్రెస్‌సంఘాలతోకలసి పనిచేస్తాయని డాక్టర్ మనోహర్ తెలియజేసారు.

ఎవరెస్ట్ ఆరోహకుడు హేస్టన్ మృతి

లేజిన్, స్విట్జర్లాండ్, జనవరి 19 (రాయిటర్)

ఎవరెస్టు శిఖరాన్ని నైరుతి దిశనుండి మొట్ట మొదటిసారిగా ఆరోహించిన ఇద్దరు బ్రిటిష్ జాతీయులలో ఒకరైన డౌగల్ హేస్టన్ మొన్న ఆల్ప్స్ పర్వతాలపై స్కీయింగ్ చేస్తుండగా సంభవించిన హిమపాతం వల్ల మృతిచెందారు.

ఎవరెస్టును నైరుతిదిశగా ఆరోహించడం కష్టసాధ్యమైనపని.

బీహార్‌లో చలివల్ల పదహారుగురి మృతి

పాట్నా, జనవరి 19

గత 48 గంటలలో మరి ముగ్గురు మరణించినట్టు నవాదా జిల్లా నుండి వార్తలు అందడంతో బీహార్‌లో ఈసారి తీవ్రమైన శీతాకిడివల్ల మృతి చెందినవారి సంఖ్య పదహారుకు పెరిగింది.

నవాదాలో పదిమంది, చాప్రాలో ఇద్దరు, మొకామాలో ఇద్దరు, హజారీబాగ్‌లో ఇద్దరు మరణించారు.

నగరంలో నేటి కార్యక్రమాలు

శుక్రవారం 21-1-1977

హైదరాబాద్—ఎ

ఉదయం 6_10 భక్తిరంజని సంప్రదాయ కీర్తనలు 7_15 గాంధీమార్గం 8_30కు తిరిగి సాయంత్రం 5_30కు బి. చెల్లాలు వీణ మధ్యాహ్నం 12_40 కార్మికుల కార్యక్రమం రెడ్‌షేడ్ చిత్రాల పరిక్రమ, రూపకం సాయంత్రం 6_25 మందారమాల, సంక్షేప పథంలో రూపకం 8_45 లలిత సంగీతం కనకవల్లి—ఇందిర 9_30 దక్షిణ ప్రాంత సంగీతసభ తాళ్ళూరి కోటయ్య నాదస్వరం.

హైదరాబాద్—బి

ఉదయం 9_05 శాస్త్రీయ సంగీత మధ్యాహ్నం 2_30 గజల్ రాత్రి 8_0: మరాఠీ కార్యక్రమం 9_00 శాస్త్రీయ సంగీత్ 9_30 నైరంగ్.

యువవాణి

ఉదయం 7_10 సుగమ్ సంగీత్ 7_55 యువవినోదిని పెరుపులు,చిత్రసీమ సాయంత్రము 5_30 సాహిత్య పత్రికా కార్యక్రమం (ఉర్దూ) 6_15 కర్ణాటక సంగీతం ఎమ్. వి. లక్ష్మీదేవి వీణ 7_05 చైతన్య స్రవంతి

విజయవాడ

ఉదయం 6_10 భక్తిరంజని దేవీస్తుతి, నాతియాతలాం 7_40సాహిత్యసుధ 8_30కు తిరిగి మధ్యాహ్నం 12_05కు గోవాడ వెంకటమద్దారావు: క్లారినెట్ 1_30 అంజలి మండలి పరిష్కారకార్యక్రమం పి. సావిత్రి ప్రసంగం ప్రసవానికిపూర్వమేఏంచేయాలి డాక్టర్ వై. సంపూర్ణాదేవి సలహాలు ఆశయాలు—సత్ఫలితాలు, పి సమజీసాయంత్రం 5_15 యువవాణి తపాలా బళ్ళల చరిత్ర ఎమ్. ఆర్. కె. మూర్తితో పరిచయం 5_45 జి. ఎస్. దాలసుబ్రహ్మణ్యం: గానం 6_30 యువవాణి సాహిత్య పరిచయం శ్రోతల ఉత్తరాలు 7_15 పంటనీమలు కాస్లెట్టి చేపల పెంపకంలో తెలుసుకోవలసిన మెలుకువలు 8_00 పల్లెసీమలో ఆకాశవాణి 9_15 సాట్‌లైట్.

మణిమాల

మధ్యాహ్నం 12_15 గంటలకు మణిమాల కార్యక్రమంలో "మధురిమ" శాస్త్రీయ క్రింద పాటలు

రాయలసీమగ్రామీణ బ్యాంకుకు మరి 20 శాఖల ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 19 (సమాచార్)

రాయలసీమ గ్రామీణ బ్యాంకు కర్నూలు, కడపజిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలలో ఈ ఏడాది మరో ఇరవై శాఖలు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నాది.

ప్రస్తుతం ఈ జిల్లాలలో పది గ్రామీణ బ్యాంకు శాఖలు పనిచేస్తున్నాయని బ్యాంకు ఒక ప్రకటనలో పేర్కొన్నది. సిండికేట్ బ్యాంకు ఈరాయలసీమ గ్రామీణబ్యాంకును ప్రారంభించింది.

గ్రామప్రాంతాలలోని సన్నకారురైతులు కౌలుదారులు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన 2 వేల మందికి బ్యాంకు సౌకర్యాలను విస్తరింపజేసారు. ఈ రెండు జిల్లాల బలహీనవర్గాల సంక్షేమానికి బ్యాంకు సమగ్ర పథకాలను రూపొందిస్తున్నది.

రాష్ట్రంలో ప్రప్రథమంగా ఈగ్రామీణ బ్యాంకు రైతుల సేవా సంఘాన్నొకదాన్ని ఏర్పాటుచేసి పని విజయాన్ని సాధించింది. ఇటువంటి మరోసంది సంఘాల నేర్పాటు చేయాలని యోచిస్తున్నారు. జిల్లా పంట కాలం వరకు ఐదు సంఘాలను ఏర్పాటు చేస్తాడు.

బ్యాంకు ఇప్పటివరకు 13 లక్షల 80 వేల డిపాజిట్లు సేకరించింది. సిండికేట్ బ్యాంకు ఈ గ్రామీణ బ్యాంకుతోపాటు మరో నాలుగు రూరల్ బ్యాంకులను కూడా ఏర్పాటు చేసింది.

రహత్

నేడు ఉ॥ 11_00 గంటలకు

ధనమా? దైవమా?

తా. ఎన్. టి. రామారావు, జమున, సత్యనారాయణ, చంద్రమోహన్.

లత—నాంపల్లి

23-1-77 ఆదివారం వరకు

రోజూ ఉదయం 11.30 గంటలకు

చిరంజీవులు

తా. ఎన్.టి. రామారావు, జమున, గుమ్మడి

వెంకటేశ్వర మూవీటోన్ షో

నేడు ఉదయం 11_15 గంటలకు

పరమానందయ్య శిష్యులకథ

ఎన్.టి. రామారావు, కె. ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి.

దీపక్

నేడు ఉదయం 11_15 గంటలకు

ఒకవారి వందతుపాకులు

విజయలలిత, శోభ, రాజబాబు, రాజనాల

కపుల్

నేడు ఉ॥ 11_15 గంటలకు

రౌడీలకు రౌడీలు

తా. రామకృష్ణ, విజయలలిత, జ్యోతిలక్ష్మి, సత్యనారాయణ.

ప్రభాత్

నేడు ఉదయం 11_15 గంటలకు

సత్తెకాలపు సత్తెయ్య

శోభన్‌బాబు, విజయలలిత, చలం, రాజశ్రీ, గుమ్మడి, ఎస్. వరలక్ష్మి.

రేపే పునః ప్రారంభం!

పూర్ణిమా పిక్చర్స్ వారి

శ్రీకృష్ణార్జునయుద్ధం

(సరిక్రొత్త ప్రింటు)

ఎన్. టి రామారావు, వాణిశ్రీ, రాజనాల, ఎస్. వి. రంగారావు.

నోబుల్—మల్లేపల్లి

రోజూ 3 ఆటలు: 3_00, 7_00, 9_45.

నేడే చూడండి!

శ్రీరామకృష్ణ చిత్రవారి

మంచికి మంచి పేరు

(ఈస్ట్‌మన్‌కలర్)

దర్శకత్వం: సి. ఎస్. రావు బి. ఏ. నిర్మాత: ఎం. మనోహర్

నోబుల్

మల్లేపల్లి

రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30

—ప్రసాద్ పిలింస్ రిలీజ్

నేడే ఆఖరు రోజు

ఇది ఉషశ్రీ వారి చిత్రం!

మానవుడు దానవుడు

శోభన్‌బాబు, శారద, కృష్ణకుమారి, సత్యనారాయణ, జ్యోతిలక్ష్మి, రాజబాబు.

బాలాజీ—ముషీరాబాద్

రోజూ 3 ఆటలు: 2_30 6_15, 9_30

నేడే చూడండి!

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30



రీగల్—హైదరాబాదు

9వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30.

పాంబళపు పిక్చర్స్ వారి

పెద్దన్నయ్య

అజంతా నిజామాబాద్ వెంకటేశ్వర మూర్యాపేట

అశోక్ నిజామాబాద్ శ్రీనివాస వరంగల్

4వ సంయుక్తవారం

బసంత్ హైదరాబాద్ రాజేశ్వర్ సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2_30, 6_00, 9_30

రామా—వరంగల్

నేడు 90వ రోజు

శ్రీ పద్మా ఆర్ట్స్ వారి

మరుపడిమర

సాగర్—ఆదిత్య, హైదరాబాద్

(రోజూ ఉదయం ఆటలు మాత్రమే)

(రెగ్యులర్‌షో రేట్లపై)

నేడు 84వ రోజు

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

నోబుల్—మల్లేపల్లి

(రోజూ ఉదయం ఆటలు మాత్రమే—రెగ్యులర్ షో రేట్లపై)

బాలాజీ నిడదవోలు అన్నపూర్ణ జగిత్యాల

రామా జడ్చర్ల బాలాజీ నారాయణ్‌పేట

7వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు: 2_30, 6_15, 9_30

సుదర్శన్—70ఎంఎం

(రోజూ ఉదయంఆటలు మాత్రమే)

(రెగ్యులర్ షో రేట్లపై)

ప్రభాత్—హైదరాబాద్

సరోజ్ వరంగల్ సుందర్ ఖమ్మం

రాధాకృష్ణ మహబూబ్‌నగర్

బాలాజీ

నేడు ఉదయం 11_30 గంటలకు

"సతీసుకన్య"

(సరిక్రొత్త ప్రింటు)

కృష్ణకుమారి, కాంతారావు, జానకి, రాజనాల.

సాగర్

ప్రప్రథమంగా రేపటి నుండి ఉదయం ఆటలలో

'రామరాజ్యంలో రక్తపాశం'

(ఈస్ట్‌మన్ కలర్)

కృష్ణ, విజయనిర్మల, సత్యనారాయణ, రావుగోపాలరావు, జగ్గయ్య.

రేపే గొప్ప విడుదల!

ఆర్.ఎం. ఆర్ట్ ప్రొడక్షన్స్
రతన్ మోహన్స్
సంగ్రామ్
(ఫ్యూడికలర్)
దర్శకుడు: రమేష్ మల్హోత్రా
సంగీతం: బప్పీలాహిరి
శత్రుఘ్నసిన్హా, రీనారాయ్, డానీ, అరుణా ఇరాని, జగదీప్, అజిత్
అశోక్ స్కైలైన్ అల్కా బాలాజీ నటరాజ్ శోభన
రేపటినుండి 29వ తేదీవరకు రోజూ 4 ఆటలు
12-30, 3-30, 6-30, 9-30
అడ్వాన్స్ బుకింగ్: అశోక్: ఉ.11 నుండి 1 గంట
స్కైలైన్, నటరాజ్. 11 నుండి 1 గంట సా. 4 నుండి 6 గంటలు
అల్కా, బాలాజీ, శోభన: ఆటలవేళల్లో
—ఎవర్‌గ్రీన్ రిలీజ్.

విజయవంతమైన 5వ సంయుక్త వారం!

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

శ్రీదేవి ఆర్ట్ పిక్చర్స్
సత్యక్రమ
పి.చంద్రశేఖరరెడ్డి పి.బలరామరెడ్డి
సంగీతం కె.వి.మహదేవన్ యస్.పరంధామరెడ్డి

సంగం—ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్ మినర్వా—నికిందరాబాద్
కాకతీయ—70 ఎం ఎం- వరంగల్ అంబే—ఖమ్మం

నేడే చూడండి నేడే చూడండి

రామకృష్ణా స్టూడియోస్ వారి
సమర్పణ
దానవీర శూర కర్ణ

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం యన్.టి.రామారావు ఇ.పి.

శాంతి షామ్ కమల్ ప్యారడైజ్
ఎయిర్‌కూల్డ్, హైదరాబాద్ ఎయిర్‌కండిషన్డ్, హైదరాబాద్ హైదరాబాద్ ఎయిర్‌కూల్డ్, నికిందరాబాద్
నవీన్, వరంగల్ రాజరాజేశ్వరి, ఖమ్మం వినోదా, నిజామాబాద్ రమేష్, పిక్చర్‌ప్యాలస్
రోజ్, నటరాజ్—కరీంనగర్ లక్ష్మి, వాగార్జున—మిర్యాలగూడ
శాంతి: 28-1-77 ఆదివారంవరకు రోజూ 4 ఆటలు: ఉ॥ 10-00, 2-00, 6-00, 10-00
షామ్, కమల్, ప్యారడైజ్: రోజూ 3 ఆటలు:
కమల్, షామ్: 1-00, 5-15, 9-30 గం. కు
ప్యారడైజ్: 2-00, 6-00, 10-00 గం. కు

అడ్వాన్స్ బుకింగ్:—
అన్ని థియేటర్లలో పై తరగతులకు అడ్వాన్స్ బుకింగ్ కలదు.
శాంతి: ఉ. 11 గంటల నుండి 1 గంట వరకు మరియు
2-30 గంటల నుండి 4-30 గంటల వరకు.
షామ్, కమల్, ప్యారడైజ్: ఆటల సమయములలో
గమనిక: షామ్ థియేటర్‌లో 2వ వారంకూడ ప్రదర్శింపబడును.
—శ్రీ నేషనల్ అడ్వర్టిక్సర్స్ రిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor and Publisher K. R. Nandagopal, L.M.E.E. Editor Gora Sastry

గాట్రి చేనేత కార్మికుల సహకార సంఘం సిబ్బందితరఫున సిబ్బంది సంఘం అధ్యక్షుడు శ్రీ డి. వెంకటేశం వరద బాధితుల సహాయనిధికి వదిపేలరూపాయల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు ఇటీవల అందచేసినప్పటి దృశ్యం. సంఘం స్పెషల్ ఆఫీసర్ శ్రీ భండార్కర్ కూడా చిత్రంలో ఉన్నారు.

24 నుండి రాష్ట్రంలో రష్యా సాంస్కృతిక బృందం పర్యటన

హైదరాబాద్, జనవరి 19 (ఎ.ఎన్.ఎస్)

సోవియట్ ఆర్మేనియా రిపబ్లిక్‌కు చెందిన ఇద్దరు సభ్యులుగల సాంస్కృతిక బృందం ఈనెల 24 న నగరానికి వస్తుంది.

ఈ బృందంలో డాక్టర్ జి. ఎస్. ఇయోగ్యాన్, శ్రీమతి అకోప్యాన్‌లు ఉన్నారు. వీరు 24 న విశాఖపట్టణం, 25 న ఏలూరు, 26 న గుంటూరు, 29 న వరంగల్, 30 న తిరుపతి సందర్శించి మద్రాసు చేరుకుంటారు.

కార్టర్ ప్రమాణ స్వీకారోత్సవానికై నర్గీస్ పయనం

బొంబాయి, జనవరి 19 (సమాచార్)

అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన జిమ్మీ కార్టర్ పదవీ స్వీకారోత్సవానికి హాజరయేందుకై ప్రముఖ హిందీ చలన చిత్ర నటుడు శ్రీ సునీల్‌దత్ తన సతీమణి శ్రీమతి నర్గీస్‌దత్‌తోకలిసి నిన్నవాషింగ్‌టన్ బయలుదేరి వెళ్లారు. ఉత్సవానికి హాజరు కావలసిందని జిమ్మీ కార్టర్ విల్లియన్ కార్టర్ ఆహ్వానం పంపినట్లు ఆయన తెలియజేశారు.

ఎల్లారెడ్డిపల్లిలో వయోజన పాఠశాల

విశాఖపట్టణం, జనవరి 19

విశాఖపట్టణం జిల్లా ఎల్లారెడ్డిపల్లి గంగపుత్రుల సంఘ సమావేశం ఇటీవల జరిగినది. పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. జగన్మోహనరావు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సంఘ ఆధ్వర్యంలో ఇక్కడ ఏర్పాటు చేసిన వయోజన పాఠశాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. సంఘ కార్యదర్శి శ్రీ పి. లింగయ్య, శ్రీ శ్యామ్‌రావు ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ కె. సాయిలు వందన సమర్పణ చేశారు.

కైరోలో అధిక ధరల పట్ల నిరసనగా ప్రదర్శనలు

కైరో, జనవరి 19 (ఎ.పి)

ఆహారధాన్యాల ధరల పెరుగుదల వల్ల నిరసనగా నిన్న కైరోలో జరిగిన ప్రదర్శనల అనంతరం ప్రారంభమైన అల్లర్లను అణచడానికి, ప్రదర్శకులను చెదరగొట్టడానికి నిన్న రాత్రి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించడమేకాక 400 మందిని కూడా అరెస్టుచేసినట్టు పోలీసు అధికారులు తెలియజేశారు.

కైరోకు సుమారు 200 కిలోమీటర్ల దూరంలో సముద్రతీరాన ఉన్న అలెగ్జాండ్రియాలో ఈ ప్రదర్శనల సందర్భంగా అల్లర్లు తలయెత్తగా పరిస్థితులను అదుపులోనికి తేవడానికి సైన్యాలను రప్పించవలసి వచ్చింది.

కైరోలో ప్రదర్శకులు ప్రైవేటు కార్లపైన, రైలు పెట్టెలపైన, ప్రభుత్వ నిర్వాహణలోని బస్సులపైన రాళ్ళుదువ్వడమేకాక పాతనగరంలో జనసమ్మర్దంగల ప్రాంతాలలోని మూడు పోలీసు స్టేషన్లకు కూడా నిప్పంటించి తగులబెట్టారు.

వివిధ నగరాలలో జరిగిన అల్లర్లను గురించి పూర్తి సమాచారాన్ని సేకరించి తదుపరి ప్రకటించనున్నట్టు దేశీయాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి తెలియజేశారు.

ఈ అల్లర్లలో ఎంతమంది మరణించిరీ ఎంతమంది అరెస్టయినదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

కొన్ని జిల్లా ప్రాంతాలలోకూడా అల్లర్లు చెలరేగాయి కాని త్వరలోనే పోలీసులు వాటిని అదుపులోనికి తెచ్చారు.

ప్రదర్శకులను రెచ్చగొట్టకుండా వారి అంతట వారే ప్రదర్శనలను ఉపసంహరించుకొనేట్లు చేయడానికి పోలీసులు తగు ప్రయత్నం చేశారు.

5000 మంది ప్రదర్శకులు పార్లమెంటు భవనం వద్దనుండి కెయిరో పట్టణంలోని ప్రధాన కూడలివరకు ఊరేగింపుగా వచ్చి తర్వాత ప్రభుత్వ అధ్వర్యంలోని వక్రికా కార్యాలయాలవద్దకు వెళ్ళి అక్కడ తమ ప్రదర్శనలను ముగించివేశారు.

నిన్న అర్ధ రాత్రి సమయానికి రెండు జిల్లాలలో మినహా మిగతా అన్నిచోట్లా అల్లర్లు సద్దుమణిగినట్టు వార్తలందాయి.

ఈ ప్రదర్శనలు, అల్లర్ల కారణంగా రెండురోజులపాటు విశ్వవిద్యాలయాల కళాశాలను పాఠశాలలనూ మూసి వేయడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈజిప్టులో సమ్మెలు, ప్రదర్శనలపై నిషేధం ఉన్నది కాని ఇదివరలో కూడా పలుసార్లు ధరల పెరుగుదలవల్ల నిరసనగా ప్రదర్శనలు జరిగాయి.

కర్నూల్ జిల్లాలో 40 వేల ఎకరాల జొన్న పైరుకు నీరు

కర్నూల్, జనవరి 19 (సమాచార్)

కర్నూల్ కడప కాలువద్వారా 40 వేల ఎకరాలలో జొన్న పైరు వేయడానికి మాత్రమే నీటిని విడుదల చేస్తున్నట్టు కర్నూల్‌జిల్లా కలెక్టర్ శ్రీ బి. నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియ జేశారు. ప్రస్తుతం ఉన్న ప్రత్తి మొదలయినవంటల రక్షణకోసం ఈ నిర్ణయాన్ని గైకొన్నట్టు ఆయన పేర్కొన్నారు.

ఫిబ్రవరినెలలో జొన్న పైరుకు రెండు సార్లు నీరు ఇస్తారు. ఫిబ్రవరి తర్వాత ఏ ఇతర పైరుకూ నీరు లభించదని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేసారు.

బోనస్‌పై ప్రభుత్వనిర్ణయం పరిశ్రమలకే శ్రేయస్కరం

బొంబాయి, జనవరి 19 (సమాచార్)

కార్మికులకు బోనస్ చెల్లింపువిషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరపడం యాజమాన్య ప్రయోజనాల దృష్ట్యా మాత్రే అవసరమని భారతీయ పరిశ్రమల యజమానులసమాఖ్య అధ్యక్షుడు శ్రీ నవల్ హెచ్. తాతా నిన్న ఇక్కడ అన్నారు.

నికరలాభంఉండి అదనపు నిధుల కేటాయింపునకు అవకాశం లేకుండాఉన్న పరిశ్రమలన్నీ ప్రతి కార్మికునికి కనీసం వందరూపాయల చొప్పున బోనస్ చెల్లించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సర్వవిధాలా అమోదయోగ్యమైనదనీ కార్మిక సంఘాలు బోనస్ విషయంలో కొనసాగిస్తున్న ఆందోళనదృష్ట్యా ఈ నిర్ణయం హర్షింపదగిన తర్యఅనీ ఆయన అన్నారు.

నిర్వహణలో ఎదుర్కొంటున్న అనేక ఇబ్బందుల కారణంగా పలు పారిశ్రామిక సంస్థలు వాస్తవంగానే 1975-76 సంవత్సరం తాలుకు బోనస్ చెల్లించలేక పోయినాయనీ ఈ పరిస్థితి ఆ పరిశ్రమలు చూపిన తప్పులెక్కలు కారణంగా భావించడం భావ్యంకాదనీ ఆయన అన్నారు.

వేతనాలలో కొంతభాగం లెక్కచూపున బోనస్ చెల్లించే పద్ధతి కంటే కార్మికునకు వందరూపాయలచొప్పున బోనస్ చెల్లించే పద్ధతి నిర్ణయించడంవల్ల పరిశ్రమలకే ప్రయోజనకరమని ఆయన అన్నారు.

పరిశ్రమలకు సంబంధించిన లెక్కలు సరిగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని ఆ లెక్కలలోని వివిధ భాగాలలో నిజాయితీ ఉన్నదా లేదా అనే విషయాల పరిశీలన అధికారం ట్రిబ్యునల్స్‌కు ఇవ్వడంవల్ల తగాదాలు చాలకాలం కొనసాగుతూ పారిశ్రామిక సంబంధాలను భంగపరచే పరిస్థితి ఏర్పడవచ్చునని ఆయన అన్నారు.

ఇట్టి పరిస్థితి ఏర్పడకుండా పరిశ్రమల యజమానులు బోనస్‌కు ఉత్పత్తితో ముడిపెట్టి దీర్ఘకాలికమైన ఒప్పందాలు కుదుర్చుకొనడం ఉచితమని ఆయన అన్నారు.

ఐ.ఎన్.టి.యు.సి. నాయకత్వంలోని జవుళి కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. టి. బోంసలే ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం సవ్యమైనదే అయినా తమ కార్మికవర్గానికిసంతృప్తిని కలిగించేదిగా లేదని అన్నారు.

1965లో బోనస్ కమిషన్ కార్మికులందరికీ 4 శాతం కనీసబోనస్ ఇవ్వాలని ఉత్తర్వు చేసిందనీ, అయితే ప్రస్తుతం ప్రభుత్వనిర్ణయం ప్రకారం నికర లాభం గల పరిశ్రమలు కార్మికులకు వంద రూపాయల చొప్పున మాత్రమే బోనస్ ఇవ్వాలని నిర్ణయించిందనీ ఆయన అన్నారు.

విశాఖపట్నంజిల్లాలో త్వరలో 500పాడికేంద్రాల స్థాపన

విశాఖపట్టణం, జనవరి 19

కోటి ముప్పై ఎనిమిదిలక్షల ఖర్చుతో నిర్మిస్తున్న ఆధునిక పాడి పరిశ్రమ కేంద్రం వచ్చే మార్చినెలలో ప్రారంభం కానున్న దృష్ట్యా త్వరలో విశాఖపట్టణం జిల్లాలో సుమారు ఐదువందల పాలఉత్పత్తి పంపిణీ సహకార సంస్థలు ముమ్మరంగా వని ప్రారంభిస్తాయి.

ఇదిలా ఉండగా 40 లక్షల ఖర్చుతో పాలపొడి కర్మాగారాన్ని నెలకొల్పడానికై ప్రతిపాదనలకుకూడా జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్‌కు పంపడం జరిగింది.

జిల్లా కలెక్టర్ శ్రీ కె.ఎమ్. అహమ్మద్ పత్రికా ప్రతినిధులకు నిన్న ఈ విషయాలు చెప్పారు.

పాడిపరిశ్రమ కేంద్రం నుండి పాలను వినియోగదారులకు సరఫరా చేయడానికై మహిళా వినియోగదారుల సహకార సంఘాలను 200 మేరకు ప్రారంభించ దలచామనీ, ఒక్కొక్క సహకార సంఘంలోను వెయ్యిమంది సభ్యుల చొప్పున ఉంటారనీ ఈ సహకార సంఘాలద్వారా సాలుసరి పాలఅమ్మకం 34కోట్ల మేరకు ఉంటుందనీ ఆయన చెప్పారు.

ఇదిలా ఉండగా విశాఖపట్టణం సమీప ప్రాంతాలలో మూడువందల మేరకు ప్రాథమిక పాల ఉత్పత్తి సహకార సంఘాలను కూడా నెలకొల్పనున్నట్టు ఆయన చెప్పారు. జాతీయ పాడిపరిశ్రమాభివృద్ధిబోర్డు నివేదిక అనంతరం వీటిని నెలకొల్పడం జరుగుతుందని ఆయన చెప్పారు.

పాడిపరిశ్రమను ఇండో-స్విస్ ప్రాజెక్టులో విలీనం చేయడానికై సంప్రదింపులు జరుగుతున్నాయనీ, పాడిపశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచి పాడిఉత్పత్తిని పెంచడానికై పరిశోధన, అభివృద్ధి విభాగాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందనీ ఆయన చెప్పారు.

శ్రీకాకుళంజిల్లాలో అనుదాలవలస లోని పశుగ్రాసం ఉత్పత్తి కేంద్రాన్ని పాడిపరిశ్రమ అధ్వర్యంలోనికి తీసుకొనాలన్న నిర్ణయంజరిగిందని ఆయన అన్నారు.

పోతిరెడ్డిపల్లి సిల్కుమిల్లుకు అదనపు నిధులు

కర్నూలు, జనవరి 19 (సమాచార్)

దేశంలోని ఖాదీపరిశ్రమలపై నాలుగున్నర కోట్ల రూపాయలు, గ్రామీణ పరిశ్రమలపై మూడుకోట్ల 30 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ అధ్యక్షులు శ్రీ ఎ.ఎం. థామస్ నిన్నఇక్కడ విలేకరులకు చెప్పారు.

పోతిరెడ్డిపల్లిలోని టస్సర్ సిల్కుమిలుకు అదనపు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఆయన అన్నారు.

లాయర్స్ ఫోరం రాష్ట్రశాఖ ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 19

జాతీయన్యాయవాదులు న్యాయసహాయ పోరం ఆంధ్రప్రదేశ్‌శాఖను ఎ.ఐ.సి.సి. కేంద్ర ప్రచారసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ యశ్‌పాల్‌కపూర్ (ఎం.పి) ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పి.సి.సి. అధ్యక్షులు శ్రీ టి. ముసలయ్య రెవెన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఈ పోరానికి పోషకులుగా ఉంటారు.

రాష్ట్రన్యాయశాఖమంత్రి శ్రీ అసిఫ్‌పాషా అధ్యక్షులుగాను, సీనియర్ న్యాయవాది శ్రీ పి. శివశంకర్, శ్రీ సి.వి.ఎల్. నారాయణన్, శ్రీ ఇ. అయ్యపరెడ్డి (విధానసభ సభ్యుడు) ఉపాధ్యక్షులుగాను, శ్రీ సి.మల్లారెడ్డి, శ్రీ కె. ఎస్. బాబా, శ్రీ వేదాంతరావు ప్రధానకార్యదర్శులుగా ఉంటారు.

25న జపాన్ బృందం విశాఖ రేవు సందర్శన

విశాఖపట్టణం, జనవరి 19 (సమాచార్)

బైలదిల్లా గనుల నుండి జపాన్‌కు ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేయడానికి విశాఖపట్టణం రేవులో గల సౌకర్యాలు పరిశీలించే నిమిత్తం జపాన్‌కు చెందిన ఉన్నతస్థాయి సాంకేతిక నిపుణుల బృందం ఈ నెల 25న ఇక్కడకు వస్తున్నది. ఈ బృందం ప్రస్తుతం దేశంలోని ఇనుప ఖనిజ గనులను సందర్శిస్తున్నది.

ఢిల్లీలో ప్రభుత్వాధికారులతో చర్చలు జరిపిన అనంతరం నిన్న ఇక్కడకు వచ్చిన విశాఖ పోర్ట్‌ట్రస్ట్ అధ్యక్షులు శ్రీ బి.కె.రావు పైసంగతులు విలేకరులకు తెలియ చేశారు.

ఇనుప ఖనిజాన్ని దిమ్మలుగా తయారు చేసి నులభంగా ఎగుమతి చేసే నిమిత్తం ఇనుప ఖనిజం దిమ్మల తయారీ పరిశ్రమ స్థాపనకు గల అవకాశాలపై పరిశీలన జరపాలని కేంద్ర ప్రభుత్వం "మెకాన్"ను ఆదేశించినది.

విశాఖపట్టణం ఔటర్‌హార్బర్‌లో జపాన్ నౌకలలోకి ఇనుప ఖనిజాన్ని ఎక్కించే కార్యక్రమం రేపు తిరిగి ప్రారంభమౌతుంది. ఔటర్ హార్బర్‌లో అదనపు సౌకర్యాలు కల్పించిన దృష్ట్యా రేవు భర్తీలు హెచ్చించినందువల్ల జపాన్ నౌకలు గత డిసెంబర్ 20 నుండి సరుకుల లోడింగ్‌కు అంగీకరించకుండా నిలిచిపోయాయి. నిన్న ఆయా నౌకల అధికారులు సరుకు లోడింగ్‌కు అంగీకారం తెలిపారు.

ఉర్దూకుఅనుసంధాన భాషగా గౌరవం

ఆసిఫ్ పాషా విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19

ఉర్దూ కేవలం మహమ్మదీయుల భాష అన్న దురభిప్రాయాన్ని తొలగించాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడెమీ అధ్యక్షులు శ్రీ ఆసిఫ్‌పాషా విజ్ఞప్తి చేశారు.

ఉర్దూ భారతీయ భాష అనీ, దానిని అనుసంధాన భాషగా గౌరవించాలని ఆయన అన్నారు. ఉర్దూ తెలియని వారికోసం నిర్వహిస్తున్న ఉర్దూబోధనాతరగతులలో రెండవ జట్టు తరగతులకు నిన్న ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పైవిధంగా అన్నారు. తరగతులకు హాజరైన 22 మందిలో జంట నగరాలకు చెందిన ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్లుకూడా ఉన్నారు.

కర్నూలులోసబ్బుల ఫ్యాక్టరీ ప్రారంభం

కర్నూలు, జనవరి 19 (సమాచార్)

గ్రామ స్వరాజ్య సంఘంవారు ఇక్కడ నెలకొల్పిన వంటనూనెలు, సబ్బులిళ్ళల తయారీ పరిశ్రమలకు ఖాదీగ్రామీణ పరిశ్రమల కమిషన్ అధ్యక్షులు శ్రీ ఏ.ఎం. థామస్ నిన్న ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమలబోర్డు అధ్యక్షులు శ్రీ కె.కే. రెడ్డి మాట్లాడుతూ, జిల్లాకలెక్టర్లు, పరిశ్రమలశాఖ సహాయం అందించినట్లయితే రాయలసీమవంటి వెనుకబడిన ప్రాంతాలలో గ్రామీణ పరిశ్రమలను నెలకొల్పడం తమకు సాధ్యమని తెలిపారు.

సమావేశానికి జిల్లాకలెక్టర్ శ్రీ వి. నాగేశ్వరరావు అధ్యక్షతవహించారు. జిల్లాలో గోబర్‌గ్యాస్ ఫ్యాక్టరీలు నెలకొల్పడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. గ్రామపంచాయతీ సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్.కె. రామ్ శ్రీ థామస్‌కు స్వాగతం చెప్పారు.

విజయవంతమైన 11వ సంయుక్త వారం



దీపక్—హైదరాబాద్ అంజలి—నికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2-30, 6-00, 9-30
కృష్ణకళామందిర్ వరంగల్ వెంకటలక్ష్మి ఖమ్మం లక్ష్మి నల్గొండ
—తెలంగాణా గీతా ఫిలింస్ (నవయుగ విడుదల)

పురజనుల కోరికపై రేపే విడుదల!

రోజూ 3 ఆటలు
2-30, 6-15, 9-30

మహోజ్వల మహాభారత కథకు జీవంపోసిన "భీష్ముని" గాథను సకుటుంబ సమేతంగా చూచి ఆనందించండి.
పద్మశ్రీ ఎన్.టి. రామారావు "భీష్ము"నిగా నటించిన మహత్తర పౌరాణిక చిత్రం:

బి. ఎ. ఎన్. వారి
భీష్మ
(సరిక్రొత్తప్రింటు)
దర్శకత్వం
బి.ఎ. సుబ్బారావు
డా॥ ఎన్.టి. రామారావు, అంజలి శోభన్‌బాబు, కాంతారావు, హరనాథ్, రేలంగి, గుమ్మడి
రీగల్
(ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు)

నేడే చూడండి నేడే చూడండి

గమనిక:- సుదర్శన్ 35 ఎం.ఎం. మీరా, శోభనలలో నేడు 4 ఆటలు

మిగతా థియేటర్లలో రోజూ 3 ఆటలు:
సుదర్శన్-35 ఎం.ఎం, శోభనలలో ఉ॥ 10-00, 2-00, 6-00, 10-00
మీరాలో 10-15, 2-15, 6-15, 10-15 చిత్రాణిలో 1-30, 5-30, 8-30
నర్తకిలో ఉ॥ 2-00, 6-00, 10-00



సుదర్శన్—35 ఎం.ఎం. మీరా శోభన
ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు ఎయిర్‌కూల్డ్, హైదరాబాదు బాలానగర్
చిత్రాణి నికిందరాబాద్ నర్తకి అల్వాల్
దుర్గాకళామందిర్ వరంగల్ అలంకార్ హనుమకొండ రాఘవమహాల్ ఖమ్మం
బాలకృష్ణ మరియు వెంకటేశ్వర—కరీంనగర్
రేపటి నుండి నటరాజ్—మహబూబ్‌నగర్ శ్రీనివాస మిర్యాలగూడ

అడ్వాన్స్ బుకింగ్:- అన్నిథియేటర్ల లోను రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు, సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పై తరగతులకు కలదు.